జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :294 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 27 జూన్ 2025



జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.





## కర్నూలు సమీపంలో రిలయన్స్ భారీ పరిశ్రమ.. భూమి కేటాయించిన ప్రభుత్వం

అమరావతి: కర్నూలు సమీపంలో భారీ పరిశ్రమ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థకు అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.1622 కోట్ల పెట్టుబడితో శీతలపానియాలు, జ్యూస్‌లు, డ్రింకింగ్ వాటర్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పరిశ్రమ ఏర్పాటుతో స్థానికంగా 1200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆదేశాల్లో సర్కారు తెలిపింది.పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనలను ఈనెల 19న సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం లభించింది. కర్నూలు సమీపంలోని ఓర్వకల్లులో ఎపీఐఐసీ ల్యాండ్ బ్యాంక్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. ప్లాంట్ ఏర్పాటు కోసం ఎకరా రూ.30 లక్షల చొప్పున 80 ఎకరాల భూమి కేటాయిస్తున్నట్లు తెలిపింది. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 ప్రకారం ప్రోత్సాహకాలు సైతం ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా పరిశ్రమలో ఉత్పత్తి ప్రారంభించాలని ఉత్తర్వుల్లో రిలయన్స్
సంస్థను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని ఎపీఐఐసీ చైర్మన్, ఎండీని ఆదేశిస్తూ పరిశ్రమలు, వాణిజ్య విభాగం కార్యదర్శి చిరంజీవి చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు.



# తిరుపతి, లేపాక్షిలలో స్పేస్ సిటీలు

### అంతరిక్ష రంగంలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

### స్పేస్ పాలసీ విధానాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి: రాష్ట్రంలో తిరుపతి, లేపాక్షిలలో రెండు స్పేస్‌సిటీల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు అనుమతించారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి, చెన్నైకు సమీపంలో తిరుపతి స్పేస్‌సిటీలు ఉండటం కలిసొస్తుందన్నారు. తిరుపతి స్పేస్‌సిటీ నుంచి శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా సీఎం పలు సూచనలు చేశారు. 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0' రూపొందించాలని అధికారులకు సూచించిన ఆయన.. పాలసీ విధివిధానాలపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులు, మంత్రులతో గురువారం సమీక్షించారు. అంతరిక్ష రంగంలో 2025-35 మధ్య రూ.25వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ఈ పాలసీ ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. ఆ పెట్టుబడులతో ప్రత్యక్షంగా 5వేల మందికి.. పరోక్షంగా 30వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంటుందన్నారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. "లేపాక్షిలో 500 ఎకరాల్లో డిజైన్ అండ్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యం కల్పించడంతో పాటు పరిశోధన, అభివృద్ధికి అవకాశం కల్పించాలి. అంకుర సంస్థలు, వినూత్న ఆవిష్కరణలకు అనువైన వాతావరణం, స్పేస్ అప్లికేషన్ సేవల సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలి. తిరుపతిలో ఏర్పాటుచేసే స్పేస్‌సిటీలో తయారీ, లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటును ప్రోత్సహించాలి. ఇందులో లాంచ్ వెహికల్ అసెంబ్లింగ్, శాటిలైట్ పేలోడ్ అసెంబ్లింగ్, మెకానికల్ సిస్టమ్ కాంపొనెంట్‌ల తయారీ, ఎలక్ట్రానిక్స్ ఏవియానిక్స్ అసెంబ్లింగ్ సంస్థలకు అవకాశం కల్పించాలి. 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'ఇండియా స్పేస్ పాలసీ-2023'ని తీసుకొచ్చింది. ఆ పాలసీ లక్ష్యాలకు అనుగుణంగా ఏపీ పాలసీ ఉండాలి.

కేటగిరీల ఆధారంగా ప్రోత్సాహకాలు

అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు

మెరుగైన రాయితీలు ఇవ్వాలి. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.25 కోట్ల వరకు చిన్న, రూ.125 కోట్ల వరకు మధ్యతరహా, రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పరిగణించాలి. రూ.500 కోట్లకు మించి పెట్టుబడులు పెట్టే సంస్థలను మెగా కేటగిరీగా పరిగణించాలి" అని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా ఆయన మాట్లాడారు. పెట్టుబడి రాయితీ కింద 25 శాతం నుంచి 45 శాతం వరకు ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ఆయనకు అందించారు. స్పేస్ టెక్నాలజీ అంశంపై రాష్ట్ర సలహాదారు సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు.

## ఆర్థిక క్రమశిక్షణ లేకుండా పాలన

### చంద్రబాబు సర్కార్‌పై జగన్ విమర్శలు




**అమరావతి:** ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని వైఎస్ అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగ ఉల్లంఘనపై మండిపడ్డారు. అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎపిఎమ్‌డిసి ద్వారా మళ్లీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారని, రూ.5, 556 కోట్లకు బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారని విమర్శించారు. గతంలోనే హై కోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందని, అయినప్పటికీ ఎపిఎండిసి ద్వారా మళ్లీ అప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఆర్ బిఐ నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యక్తులు నేరుగా.. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేట్ పార్టీలే.. నేరుగా నిధులు డ్రా చేసుకునేలా అవకాశం కల్పించిందని చెప్పారు. రూ. 9వేల కోట్ల అప్పుల కోసం ఎపిఎండిసికి చెందిన రూ.1,91,000 కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టడం దారుణమని, దీంతో ఎపిఎండిసిపై ఏడాదికి రూ.235 కోట్ల అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో బాబు చెప్పాలని జగన్ ప్రశ్నించారు.



## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

### అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

న్యూఢిల్లీ: భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు.



## శాంతిభద్రతలకు వఘాతం కలిగిస్తే

# కఠిన చర్యలు

- మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం
- ఎపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు
- డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు
- అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం
- గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు

గుంటూరు:రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి..
మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.
గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ధి పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు.



2వ

## రాజమహేంద్రి అంటేనే

# గోదావరి

ఎందరో మహానుభావులకు జన్మస్థానం

పర్యాట రంగంతో ఏటా 4లక్షల మందికి ఉపాధి

అఖండ గోదావరికి శంకుస్థాపనలో

డిప్యూటీ సిఎం పవన్

## మద్యం మాఫియాను పెంచి పోషించారు

ఐదేళ్ల పాలనలో రైతులను

నట్టేట ముంచారు

ప్రజా సమస్యలపై మాట్లాడే

నైతిక హక్కులేదు

జగన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల



2వ

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

ఎన్నికల సంఘం

సంచలన నిర్ణయం




2వ

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్



ములుగు:తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం' అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,' అని అన్నారు.

ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి' అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం



**నిజామాబాద్:** నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు



ముంబై: భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ' చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి' అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు.

బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు.

# ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే



హైదరాబాద్:స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు.

శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందించేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మాఫియాను పెంచి పోషించారు



విజయవాడ:ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కి లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు. రైతులను నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. రైతులు చనిపోతున్నా జగన్ కనీసం పట్టించుకోలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞాన్ని కూడా నిర్లక్ష్యంగానే వదిలేశారని విమర్శలు చేశారు. ఆరునెలల్లో మొత్తం ప్రాజెక్టులు పూర్తి చేస్తానని జగన్ చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్ట్‌ని కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. ఐదేళ్లలో ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. కనీసం వైసీపీ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారని.. ఇప్పుడేమో 2.0 అంటూ మొహం చూపిస్తాడట అని ఎద్దేవా చేశారు వైఎస్ షర్మిల. 'ప్రజలను నమ్మించే ప్రయత్నం జగన్ చేస్తాడట. ఆయనకి ప్రజా సమస్యలు కాదు.. కావాల్సినవి బలప్రదర్శనలు. అందుకే పర్యటనల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్నారు. జగన్ చేసిన బలప్రదర్శనలకు ముగ్గురు బలి అయ్యారు. ఆయన ప్రదర్శనలపై ఏపీ ప్రభుత్వం నిషేధం విధించాలి. హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్లు ఒప్పుకుంటారా..? వివేకా బాబాయినీ హత్య చేయించి సునీత మీదే తోశాడు. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారు. బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్లకు సింగయ్య మృతి మీద అబద్ధాలు చెప్పడం ఒక లెక్కా..? వివేకా హత్య కేసులో సీబీఐ అన్ని ఆధారాలు చూపించింది. హత్య చేసిన వాళ్లు, చేయించిన వాళ్లతో మాట్లాడిన సంభాషణలు ఉన్నాయని సీబీఐ చెప్పింది. అయినా మేము చంపలేదు.. మాకు ఏం తెలియలేదని మాట మార్చలేదా..? ఇప్పుడు సింగయ్య హత్య కూడా అంతే' అని షర్మిల ధ్వజమెత్తారు.

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత



న్యూఢిల్లీ: రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

# రాజమహేంద్రి అంటేనే గోదావరి



**రాజమహేంద్రవరం:** రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇది అని చెప్పారు. 'ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతో మంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యాటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మంది పర్యటకులు పెరిగే అవకాశముంది. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారని పవన్ కల్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో

ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామ న్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

# ఆత్మహత్య కోసమే పట్టాలపైకి కారు

### హాట్‌టాపిక్‌గా యువతి వ్యవహారం

హైదరాబాద్:శంకర్ పల్లి రైలు పట్టాలపై కారు తీసుకెళ్లిన లేడీ కేసులో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది.. ఆత్మహత్య చేసుకునేందుకు కారుతో సహా పట్టాల మీదకి వెళ్ళినట్లు పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం తాను ఉంటున్న ఫ్లాట్ నుంచి కార్ తో సహా బయటికి వచ్చింది సోనీ. తన దగ్గరున్న కుక్కను నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వదిలి వెళ్ళిపోయింది. సూసైడ్ చేసుకోవడానికి కార్ తీసుకొని రైలు పట్టాలపైకి వచ్చింది. కుటుంబ కలహాలే దీనికి ప్రధాన కారణమని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మీలో జాబ్ చేయాలని సోనీ ప్రయత్నం చేసింది.. కానీ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు.. మరోవైపు తాను పనిచేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ నుంచి ఉద్యోగం తొలగించారు. తల్లిదండ్రుల ఆర్మీ జాబు నిరాకరణ, ఉద్యోగం పోవడంతో మానసిక ఆందోళన చెందింది. కార్ తో సహా ట్రైన్ కు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకోవాలని ప్లాన్ చేసింది. అయితే ఇదంతా రీల్స్ కోసమని తొలుత భావించారు. వివరాల్లోకి వెళితే రైలు పట్టాలపై ఓ యువతి హల్‌చల్ చేసింది. ఆమె నిర్వాకంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. నాగులపల్లి-శంకర్‌పల్లి మార్గంలో పట్టాలపై సుమారు 7 కి.మీ మేర యువతి కారు నడిపింది. కారును అడ్డగించిన స్థానికులను ఆమె చాకుతో బెదిరించింది. అదే మార్గంలో వస్తున్న ఓ రైలు లోకో పైలట్ గమనించి ట్రైన్‌ను ఆపారు. స్థానికులు అతికష్టం మీద యువతిని పట్టుకున్నారు. యువతి చేసిన పనితో సుమారు 2 గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం శంకర్‌పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పట్టాలపై కారు నడిపిన యువతిని లక్నోకి చెందిన రవికా సోనీగా గుర్తించారు. రీల్స్ కోసమే ఈ నిర్వాకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆమె హైదరాబాద్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తించినట్లు సమాచారం. ఇటీవల రవికా సోనీని ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ క్రమంలో ఆమె మతిస్థిమితం కోల్పోయిందా? డ్రగ్స్ తీసుకుందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం యువతిని చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# పాన్ మసాలా ప్రకటనలు నిషేధించాలి

గుంటూరు: పాన్ మసాలా ప్రకటనలను ఎందుకు నిషేధించరని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ప్రశ్నించారు. ఈ ప్రకటనల్లో స్టార్ హీరోలు పాల్గొనడం దారుణమని అన్నారు.

పాన్ మసాలా కొనమని స్టార్ హీరోలు, హీరోయిన్స్ ప్రచారం కల్పించడం బాధాకరమన్న ఆయన.. పాన్ మసాలా తయారీ కేంద్రాలను గుర్తించి సీజ్ చేయాలని సూచించారు.. గుంటూరులో ఆయన మాట్లాడుతూ.. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు.. రాష్ట్రంలో గంజాయి సాగును గుర్తించి వాటి మూలాలను నిర్మూలించాల న్నారు.. పాన్ మసాలాతోపాటు 10 రూపాయలు అదనంగా ఇస్తే కిందనుండి మరో చిన్న ప్యాకెట్ తీసి బై వన్ గెట్ వన్ లాగా ఇస్తున్నారు. చిన్న ప్యాకెట్లు వలన చాలా ప్రమాదం ఉంది. క్యాన్సర్ బారిన పడే ప్రమాదం లేకపోలేదని హెచ్చరించారు.. కేంద్రం చంద్రబాబు చేతుల్లో ఉంది కాబట్టి గుట్కా, పాన్ మసాలా తయారీ, ఉత్పత్తి కేంద్రాలను కట్టడి చేయాలని సూచించారు సీపీఐ నారాయణ.. చిన్న చిన్న షాపులను, వ్యక్తులను పట్టుకుంటూ వీధిలో నాటకాలు వేస్తే ఉపయోగం ఉండదన్నారు.. ఇక, గతంలో అమరావతి రాజధాని కోసం 30 వేల ఎకరాలను తీసుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో అమరావతి రాజధాని అభివృద్ధి కుంటుపడింది.. మరల చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతి రాజధానికి పునర్జన్మ వచ్చిందన్నారు.. కేంద్ర ప్రభుత్వం సహకారంతో చంద్రబాబు ఏడాదిగా పరిపాలన చేస్తున్నారు.. అమరావతి రాజధాని నిర్మాణం కోసం మరో 40 వేల ఎకరాలు కావాలని చంద్రబాబు మాట్లాడడం బాధాకరం.. రైతులు మరలా భూములు ఇచ్చేందుకు ఆసక్తిగా లేరన్నారు.. గతంలో ఇచ్చిన భూములకు సంబంధించి నిర్మాణాలు చేపట్టి, డెవలప్మెంట్ చూపిస్తే రైతులు ఆసక్తిగా మరో 40 వేల ఎకరాలు ఇచ్చేందుకు ముందుకు వస్తారని పేర్కొన్నారు.. పంటలు పండే భూములను ఈ విధంగా చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థలో ఆహార సమస్యలు వస్తాయి.. సూపర్ సిక్స్ హామీలలో తల్లికి వందనం ఒక్క పథకం అమలు చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అలివి కానీ హామీలు ఇచ్చారన్నారు.. గత ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం నుండి కోలుకోవడానికి సమయం పడుతుంది.. కూటమి ఏడాది పాలనలోనే అన్ని చేయమని మేము అడగడం లేదు.. అమరావతి రాజధానిలో విమానాశ్రయం రావాలన్నారు నారాయణ.. గన్నవరం విమానాశ్రయం చాలా చిన్నది ఇప్పటికే సరిపోవడం లేదు.

# చేర్యాల మద్దూర్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**చేర్యాల ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.

పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లకు సూచించారు.

బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి

ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.

పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు

పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

విపిఒ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.

పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి సదానందం, చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, కోర్టు మానిటర్ ఎస్ఐ రాజేష్, మరియు ఏఎస్ఐ సదాశివరావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, నరేందర్, నాగిరెడ్డి, జనార్ధన్,పోలీస్ స్టేషన్ల సిబ్బంది, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు



**రాయచోటి, జూన్ 26బీ (ఉదయం ప్రతినిధి)**

విద్యార్థులు యువకులు మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని మా అలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు బుగ్గిపాలు అవుతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో విద్యార్థులతో కలసి అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో కలిసి పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మత్తు వల్ల నాశనం అయ్యే జీవితాలను కాపాడేందుకు రాయచోటి పట్టణంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో శివాలయం సెంటర్ నుండి నేతాజీ సెంటర్ వరకు మత్తుపదార్థాల నివారణకు అవగాహన కల్పిస్తూ యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రిరాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రతిభజూనియర్ కలశాల విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజాన్ని మత్తు వలన దూరంగా ఉంచే లక్ష్యంతో నడిపిన ఈ ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.మండలంలోని బోర్రెడ్డిగారి పల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి స్వగ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి వందలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను మంత్రి గారికి వినిపించారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విన్న మంత్రి తగిన సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలను సమర్థవంతంగా నెరవేర్చే దిశగా తన శ్రమను అంకితపెడతానని మంత్రి తెలిపారు.రాయచోటి పట్టణం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ నందు లక్కిరెడ్డిపల్లెకి వచ్చిన నూతన ఎమ్మార్వో క్రాంతి కుమార్ మరియు ఎక్సైజ్ సీ ఐ కిషోర్ కుమార్ రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వందలాది మంది ప్రజలు హాజరై తమ సమస్యలు మంత్రి వివరించారు. ఉదయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఒక్కొక్కరి సమస్యను ఓపికగా విన్న మంత్రి, సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశించారు.ప్రతి ఒక్క సమస్యను పరిశీలిస్తూ, వాటికి తక్షణ పరిష్కారాలు సూచించిన మంత్రి చొరవ ప్రజల్లో విశ్వాసం నింపింది. ప్రజల మేలు కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి సేవా దృక్పథం ప్రజల్లో హర్షాతిరేకాన్ని కలిగించింది.కోట్టమడ్డి గ్రామానికి బస్సు సౌకర్యం కోసం స్థానిక టీడీపీ నాయకుడు సేనివారపు మోహనరెడ్డి గారు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డివారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అర్జీ అందగానే మంత్రి గారు వెంటనే స్పందించి కడప డిపో మేనేజర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించి, 11 బెటాలియన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం తక్షణమే బస్సు సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన మంత్రి గారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ఏజీఎం డి. రమణయ్య, లాయర్ ఈశ్వర్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, పెమ్మాడపల్లి సర్పంచ్ వాసు, మారుతి శంకర్, లాయర్ నాగమణి, చంద్రశేఖర్, భరత్ కుమార్, రామకృష్ణ, విలేఖరి, బీజేపీ నాయకులు శివప్రసాద్, జీవానందం, ఎర్రగట్టు నాగేశ్వర, వీరాంజనేయులు, రవిశంకర్, బీసీ ఆకుల పోరాట సమితి కార్యదర్శి పి. శ్రీనివాసులు, రాంప్రసాద్, ఎల్ఐసి చిన్నప్ప, శ్రీరాములు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. వేదిక ప్రతినిధులు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి గారితో చర్చించారు.


# రైతులు ఆనందంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

### పచ్చిరొట్ట విత్తనాలు, డ్రోన్ల ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### అధిక మోతాదులో ఎరువులు వాడితే దిగుబడి తగ్గుతుంది

### మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



రైతులందరూ ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మైదుకూరు శాసనసభ్యులు టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మైదుకూరు మండలం శివపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారుపచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ చేయడంతో పాటు, డ్రోన్లను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు.

రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని

ఎరువులను అధిక మోతాదులో వాడితే దిగుబడి తగ్గిపోవడంతోపాటు ,భూమి పనికిరాకుండా పోయే అవకాశం ఉందని శాసనసభ్యులు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన డ్రోన్ ఖరీదు 980000 కాగా ప్రభుత్వం 8 లక్ష లు సబ్సిడీ ఇస్తుందని మిగతాది రైతులు పెట్టి కొనుగోలు చేసుకోవచ్చన్నారు కావాలంటే బ్యాంకు లోన్ తీసుకోవచ్చని ఆయన రైతులకు పిలుపునిచ్చారుఎరకరా పొలానికి మందు పిచికారీ చేయాలంటే మనుషుల ద్వారా ఎక్కువ సమయం డ్రోన్ ద్వారా ఆరు నిముషాలు లో పిచికారీ చేయచ్చని వీటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారుఅయిదు మంది రైతులు డ్రోన్ ద్వారా ఉపాధి పొందవచ్చునని అధికారులు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారుఎరువులు భూమికి తగినంత వేయాలని ఎక్కువ వేస్తే భూమి దిగుబడి దెబ్బ తింటుందని కితాబిచ్చారు.రైతులు సంపద సృష్టించే ఆలోచన చేయాలని డ్రోన్ అందుకు మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని తెలిపారురైతులకు ఏమీ అవసరం ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారుమార్కెట్ యార్డ్లో రైతులు ధాన్యం నిల్వ ఉంచుకోవడం మంచిదని నెలకు బస్తాకు మూడు రూపాయలు ఖర్చు మాత్రమే వస్తుందని ఎమ్మెల్యే తెలిపారురైతుల ద్వారా పిర్యాదు రాకుండా అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అధికారులకు చెప్పారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు తహసిల్దారు ఎంపీడీవో వ్యవసాయ విద్యుత్తు ఇతర అన్ని శాఖల అధికారులతో పాటు రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సహకారంతో మండల అభివృద్ధి

**బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండల పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారంతోపాటు ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని మండలాన్ని అన్ని రకాల అభివృద్ధి పనులకు ఛాయా శ క్తుల కృషి చేస్తున్న మన శాసనసభ్యులు గౌరవ శ్రీ పుట్ట సుధాకర్ యాదవ్ గారికి ప్రజలందరూ బ్రహ్మరథం పట్టాలని బ్రహ్మంగారిమఠం భారతీయ జనతా పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నామని బ్రహ్మంగారిమఠం మండలం భారతీయ జనతా పార్టీ తెలిపారు బ్రహ్మంగారిమఠం మండలంలోని మహా గురుకులం పాఠశాలలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశీలించి మండల కేంద్రంలో జరగబోవు పనులను ఆయన ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య, మండల అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు కాలంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి రథ మహోత్సవాన్ని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిచుట్టూ జరిగే విధంగా చూడాలన్నారు. మండల కేంద్రంలో శిథిల వ్యవస్థలో ఉన్న ఏపీ టూరిజం గెస్ట్ హౌస్ వినియోగంలోకి తీసుకురావాలని అందుకు తగిన పనులు చేయించాలన్నారు. నంది పల్లె గ్రామం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారికి అనుసంధానంగా అంతర్గత రహదారులు నిర్మించకపోతే ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని అలా జరగక మునిపే రహదారులు నిర్మించే విధముగా కాంట్రాక్టర్ ను ఆదేశించాలని కోరారు.మండల కేంద్రంలో భక్తులకు ప్రజలకు అనుగుణంగా బస్ షెల్టర్ ను నిర్మించాలని అభివృద్ధి పనులలో భాగంగా తొలగించిన స్థానంలో మళ్లీ నిర్మిస్తే రహదారులకు ఇబ్బందిగా మారుతుందన్నారు. బ్రహ్మంగారి మఠం మండల కేంద్రానికి సమీపంలో నిలిచిపోయిన వన విహారి ఏకో టూరిజం ప్రాజెక్టు పనులను పూర్తి చేయించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ప్రధాన కార్యదర్శి సుధాకర్ రమణ ఉన్నారు

# నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమిద్దాం ఏఐవైఎఫ్

### నిరుద్యోగాంధ్రప్రదేశ్ గా మారకముందే పాలకులారా మేల్కొండి. ఏఐవైఎఫ్ డిమాండ్

**ఉదయం న్యూస్ దేవనకొండ జూన్ 26**



కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్య వైఖరి కనబరుస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. రవికుమార్, ఎమ్. రామాంజనేయులు లు ఆరోపించారు. గురువారం దేవనకొండలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేసి అనంతరం నిరుద్యోగులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి. రమేష్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ. 3వేలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారం చేజిక్కించు కున్నారని తెలిపారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ భృతి ఊసే ఎత్తని పరిస్థితి వుందన్నారు. నిరుద్యోగ భృతి వస్తే పోటీ పరీక్షలకు శిక్షణ పొందు దామని నిరుద్యోగ భృతి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' ప్రకారం 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందన్నారు. రాష్ట్రంలో 18 నుండి 50సంఎఎల మద్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మందిఉన్నారని ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు.

వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షల మంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం.

నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి ఏఐవైఎఫ్ పిలుపునిస్తున్నదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో యువతకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇవ్వాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖాలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేసి అమరావతిని ఫ్రిజోన్ ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కోసం, నిరుద్యోగ అర్జీ స్వీకార కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, యువజన సంఘం మండల నాయకులు రఫీ, కోమేష్, నరేష్, రాజీవ్, ఆంజనేయులు రవి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ

**ఉదయం న్యూస్ వనపర్తి**




మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీలిమాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి ఐఏఎస్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సేవ్ కు రాజీవ్ చౌరస్తా నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరకు సాగిన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ జిల్లా ఎస్పీ లిరావుల గిరిధర్ ఐపీఎస్‌లితో కలసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు.

విద్యార్థులతో కలిసి డ్రక్స్ ను వాడబోనని డ్రగ్స్ కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన జిల్లా పోలీసు యంత్రాంగానికి సమాచారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి ,యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సంతకాలు చేశారు. డ్రగ్స్కు వ్యతిరేకంగా ఉన్న పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ మరియు జిల్లాలోని అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.

తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.

# కోవర్ట్ రాజకీయాలు చేస్తున్న వ్యక్తికి దేవాశుద్ధి


**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గత ఎన్నికల్లో వైయస్సార్సీపీకి మద్దతుగా కోవర్టు రాజకీయాలు చేసిన ప్రహల్లాద రెడ్డికి దేహశుద్ధి చేసారు తంబళ్లపల్లె పంచాయతీ నాయకులు. పార్టీ అధికారం రానప్పుడు ఒకరి మధ్య ఒకరు గొడవలు సృష్టించి పార్టీలో అలజడి సృష్టించాడు తర్వాత అధికారం వచ్చాక విచ్చలుడిగా మాట్లాడుతూ కోవర్టుగా మారి పార్టీకి నష్టం కలిగించి ఇబ్బంది పెడుతున్నారని నెపంతో ఆ పంచాయతీ కీ చెందిన తెలుగు తమ్ముళ్లు ప్రహల్లాద రెడ్డికి దేహశుద్ధి చేసినట్లు తెలుస్తుంది.

# ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్ ఏర్పాటుకై కలెక్టర్ ను కలిసిన మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు

**తుగ్గలి: ఉదయం న్యూస్:**




ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్ ఏర్పాటు కొరకు ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు గురువారం రోజున కలెక్టరేట్ నందు కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రామలింగయ్య పల్లె గ్రామములో ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్ ఏర్పాటు కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ను ఆయన కోరారు.ఇప్పటికే ఈ విషయం పత్తికొండ శాసనసభ్యులు శ్యాం కుమార్ దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ ప్రాంతంలో బీసీ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని, అందువల్ల ప్రభుత్వ బాలుర హాస్టల్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో మాలలకు అన్యాయం...

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్




**వినుకొండ, ఉదయం న్యూస్, జూన్ 26 :**

పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని సిపిఎం భవన్ నందు గురువారం మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలో కాలం చెల్లిన వర్గీకరణ అలాగే సుప్రీంకోర్టు కొట్టి వేసిన అంశాన్ని తిరిగి మరల తెరపైకి తెచ్చి కూటమి ప్రభుత్వ ఆర్డినెన్స్ పేరిట మాలల కు ఆన్యాయం చేసే కుట్ర నడిచిందని రాష్ట్రవ్యాప్తంగా మాల ఉద్యోగస్తులపై మానసిక దాడులు జరుగుతున్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం డీఎస్సీకి పెడతానని చెప్పి అమలు చేయటానికి కూడా ఎస్సీ వర్గీకరణ పేరిట సంవత్సర కాలం కాలయాపన చేసిందని రాష్ట్రంలో స్మశానాలు లేని గ్రామాలు కోకొల్లలుగా ఉన్నాయని స్వాతంత్రం వచ్చి నేటికీ 75 సంవత్సరాలు గడుస్తున్న మాల పల్లెలో ఒక మనిషి చనిపోతే ఐదు అడుగుల స్థలం లేక ఇబ్బందులకు గురవటం ఇంతకన్నా దుర్మార్గం మరొకటి లేదని వినుకొండ నియోజకవర్గంలో వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతుందని మాల మహానాడు ఎన్నో పోరాటాలు చేస్తే వాటిని నియంత్రించడం లో రెవిన్యూ యంత్రాంగం పూర్తిస్థాయి విఫలమవ్వటమే కాక కనీసం స్మశాన భూమి కోసం ఎన్ని అర్జీలు పెట్టిన నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణమని నేటికైనా జిల్లా యంత్రాంగం వినుకొండ పట్టణంతోపాటు నియోజకవర్గంలోనే కొన్ని గ్రామాలలో స్మశానానికి భూములేని గ్రామాలకు స్మశాన భూమిని కేటాయించాలని లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా అలాగే జిల్లాలోని స్మశానాలు లేని గ్రామాలను కూడగట్టి పెద్ద ఉద్యమానికి పిలుపు నిస్తామని భూబ కాసురులకు ఆక్రమణదారులకు వత్తాసు పలికే అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ విషయాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొంద్రు విజయ్, వర్కింగ్ అధ్యక్షుడు గుడిపూడి యేసు రత్నం, పట్టణ అధ్యక్షులు రాయిని చిన్న, ఈపూరు మండల అధ్యక్షుడు పెనుమాల వెంకట్రావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొమ్మతోటి సుధాకర్, ప్రధాన కార్యదర్శి బొందలపాటి నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు కొమ్మతోటి కృపయా, పట్టణ ఉపాధ్యక్షులు ఫైయర్ధ అనిల్, కార్యదర్శి అంబడపూడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జ్యోతి మల్లికార్జున్ రావు, కోశాధికారి పెనుమాల రమేష్, యూత్ అధ్యక్షులు పెనుమాల రాజా, మండల ఉపాధ్యక్షులు చలమాల రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పిడతల రాజా, నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు మాలపాటి భాగ్యరాజు, శావల్యపురం మండల ఉపాధ్యక్షులు అన్నపురెడ్డి ఓబులేష్, బొల్లాపల్లి మండల యూత్ అధ్యక్షులు కీర్తిపాటి గోవిందరాజులు, డోలా కరుణ జొన్నలగడ్డ సామేలు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయం లేని నాయకుల ఇస్టారాజ్యం..కాంట్రాక్టర్ల అవినీతి... అధికారుల లాలూచితో పక్కదారి పట్టిన అభివృద్ధి పనులు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



మున్సిపాలిటీ పరిధిలో వేసే 50 కోట్లకు పైగా TUF UDC నిధులతో చేపట్టిన సీసీ రోడ్లలో అవినీతి, అక్రమాలు. పలు సాక్షాదారాలతో బయటపెట్టిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, గత కొద్ది రోజులుగా పట్టణంలో వేస్తున్న సిసి రోడ్లలో నాణ్యత లేదని, అలాగే ఇక్కడ పడితే అక్కడ వేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వారికి కావలసిన చోట వేసుకుంటూ వెళ్తున్నారని, కొన్ని చోట్ల కొందరు చిన్న నాయకులు జేబులు నింపుకొని వేస్తున్నారనేది నిజమని, రోడ్డు అవసరం ఉన్న చోట కాకుండా అవసరం లేని చోట వేస్తున్నారని అధికారుల పర్యవేక్షణ లేదని, మంచి రోడ్లను తీసివేసి మళ్లీ రోడ్డు వేశారని, కోతికి కొబ్బరి చిప్ప ఇచ్చిన చందంగా వీరి వ్యవహారం ఉందని తెలిపారు. ఈ వ్యవహారం అంతా సి డి ఎం ఎ కు, తెలంగాణ సీ.ఎస్ కు, హ్యూమన్ రైట్స్ కు, అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, కురుమూర్తి, రాము, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుంది..!

**హైదరాబాద్, ప్రతినిధి ఉదయం న్యూస్**



కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్ పోరాడి తెలంగాణ సాధించారు కాబట్టే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వడం తోపాటు పింఛన్ల పెంపు హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆబిడ్స్ జనరల్ పోస్టాఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీకి పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ. ఏపీ సీఎం చంద్రబాబునాయుడును పిలిచి ప్రజాభవన్‌లో బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చిందే రేవంత్‌రెడ్డి అన్నారు.2016లో పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు అనే ప్రస్తావనే లేదన్నారు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు మహేందర్, సంపత్‌గౌడ్, రూప్‌సింగ్, అర్చనా సేనాపతి, లలిత యాదవ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## టూవీలర్లకు టోల్ ఫీజు.. క్లారిటీ ఇచ్చిన గడ్కరీ

**ఉదయం న్యూస్**



జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు కూడా టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించిదంటూ వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.జులై 15 నుంచే అమల్లోకి తీసుకురానున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టంచేశారు. టూవీలర్లకు టోల్ వసూలు చేసే ఉద్దేశమేదీ లేదని పేర్కొన్నారు. కొన్ని మీడియా సంస్థలు ద్విచక్ర వాహనాలపై టోల్ పన్ను విధించడం గురించి తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేస్తున్నాయని తప్పుబట్టారు. టోల్ పన్నుపై పూర్తి మినహాయింపు కొనసాగుతుందని చెప్పారు. వాస్తవాలు తెలీకుండా తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఏఐ కూడా ఇదే తరహా ప్రకటన విడుదల చేసింది.టోల్ ఫీజు ప్రతిపాదనేదీ లేదని స్పష్టంచేసింది.



## చాగలమర్రి జోరందుకున ఖరీఫ్ వ్యవసాయ పనులు జరుగుతున్నాయి

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

చాగలమర్రి మండలంలోని ఆయా గ్రామాల్లో మూడు రోజులుగా మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. పొలాల్లో విత్తడం, ఇదివరకే సాగు చేసిన మొక్కజొన్న, మిరప పంటల్లో కలుపు తొలగింపు, రసాయన ఎరువులు చల్లడం వంటి పనుల్లో బిజీగా ఉన్నారు. మరికొంత మంది రైతులు మొక్క జొన్న విత్తనం వేసేందుకు పొలాన్ని సిద్ధం చేస్తున్నారు.

## వనం మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

వనం-మనం కార్యక్రమంలో భాగంగా , జూన్ 27 వ తారీఖు శుక్రవారంఉదయం 10 గంటలకు తోట్లపల్లి గ్రామపంచాయతీ లోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడుననిమండల పరిషత్తు అభివృద్ధి అదికారి వీర కిషోర్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, ఎం.పీ.టీ.సీ లు, సర్పంచులు, అధికారులు, పత్రిక విలేకరులు, సోషియల్ మీడియా మిత్రులు, అందరూ పాల్గొని, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు

## ఇడుపులపాయ టిపుల్ ఐటీ లో సానం స్థానం సంపాదించిన విద్యార్థినులు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ లోని జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతిలో అత్యధిక మార్కులు సంపాదించిన ముగ్గురు విద్యార్థినులు ఇడుపులపాయ లోని ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించి పాఠశాలకే గర్వకారణంగా నిలిచారని పాఠశాల హెచ్. ఎం.పర్వత్ నసీమ్ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ సాదియా, నమృత,సుమయా అనే విద్యార్థులు పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనపరిచి మంచి మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారిని హెచ్.ఎం. నసీం అభినందించారు.

## అక్రమ కట్టడాలు కూల్చివేసిన బద్వేల్ రెవెన్యూ అధికారులు



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ పట్టణం నోబుల్ ప్రవేట్ పాఠశాల సమీపంలోని అంబేద్కర్ భవనం సమీపంలో సుమారు 15 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్న వారిని గురువారం బద్వేలు రెవిన్యూ అధికారులు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు నిర్మించిన అక్రమ కట్టడాలను ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు సిబ్బంది తొలగించారు బద్వేలు ఆర్టీవో చంద్ర మోహన్ ఆదేశాల మేరకు వీటిని కూల్చివేసినట్లు తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు తెలిపారు అలాగే 1905 భూ ఆక్రమణ చట్టం కింద బద్వేలు మండలంలో ప్రభుత్వ స్థలాలు భూములు ఆక్రమిస్తే వెంటనే చర్యలు తీసుకొని వాటిని కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత?


**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నమ్మదగిన సమాచారం మేరకు పోరెడ్డిపల్లి గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఇందిరమ్మ ఇళ్ల కోసం అని చెప్పుకుంటూ మూడు ట్రాక్టర్ లు లోడ్ తో పోరెడ్డిపల్లి గ్రామం నుండి హుస్నాబాద్ మరియు, అక్కన్నపేట మండలం కు అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని సమాచారం రాగా, వెంటనే వెళ్ళగానే మూడు ట్రాక్టర్ లు పట్టుకోనైనది. వాటి యొక్క నంబర్స్ %ూ04ఖదీ%7485, మంద చంద్రమౌళి పోరెడ్డిపల్లి ,%ూ36ఙు%1686 ఆసర్ల వంశి పోరెడ్డిపల్లి 3 %ు/=%, ఈరాళ రఫిక్ నాగసముద్రాల, గల వాటిని పట్టుకుని తగిన చర్య నిమిత్తం తహసీల్దార్ కు అప్పగించాము.

## పెండింగ్ లో ఉన్న 180.38 కోట్ల మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు ఒకేసారి క్లియర్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



26,519 మందికి ఊరటగత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేసిన డిప్యూటీ సీఎంప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్ పెండింగ్ బిల్లుల మొత్తం 180.38 కోట్లు నిధులను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒకేసారి విడుదల చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, లెక్కకు మించిన సంక్షేమ పథకాలు మరోవైపు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులకు ప్రాధాన్యత ఇస్తూ డిప్యూటీ సీఎం వాటిని క్లియర్ చేశారు.గత ప్రభుత్వం కాలం లో 04- 03- 2023 నుంచి 20-06-2025 వరకు పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట కలిగింది.

## పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి విచ్చేయనున్న ఎమ్మెల్యే

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

బేతంచెర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీ గత కొన్ని రోజులుగా మూతపడింది. దీనిని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి చొరవతో తెరిపించారు. శుక్రవారం నాడు 11 గంటలకు ఆయన చేతుల మీదుగా ప్రారంభం అవుతుందని, అదేవిధంగా 12 గంటలకు గోరమానుకొండ వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో నీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమము ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించబడుతుందని, ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ విచ్చేయనున్నట్లు తెలియజేశారు.

## యువత మత్తు - సమాజానికి విపత్తు

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 26**




మత్తు మార్గమే మరణ మార్గమని, డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాల్ని సర్వనాశనం చేస్తుందని మారకద్రవ్యాలు లేని సమాజమే మన అందరి లక్ష్యమని శ్రీకాళహస్తి డిఎస్పీ కె. నరసింహమూర్తి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూల దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ విద్యార్థులు, ఆధ్వర్యంలో నాలుగు మాడ వీధుల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో డ్రగ్స్ మహమ్మారి చాలా ప్రమాదకరమని, కొకైన్, చరస్, హెరాయిన్, మారిజువానా లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి చదువులు మానుకొని నిర్భాగ్యులవుతూ తమ కుటుంబ సభ్యుల్ని నిరాశ పరుస్తూ, అనారోగ్య పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా యువత మేలుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి మార్గాన్ని ఎంచుకొని సమాజ సేవకులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు

## అనధికారికంగా పోలీస్, ప్రెస్ స్టిక్కర్లు కలిగిన వాహనాలపై కేసులు నమోదు.

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 26**



అనధికారికంగా పోలీస్, ప్రెస్ స్టిక్కర్లను వాహనాలపై వేసుకుంటే చర్యలు తప్పవని శ్రీకాళహస్తి ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ గోవింద్ అన్నారు. గురువారం ఒకటవ పట్టణ సీఐ గోపి ఆదేశాల మేరకు పట్టణంలోని పలుచోట్ల పోలీస్, ప్రెస్, షిక్కర్లు కలిగిన వాహనాలపై కేసులు నమోదు చేసి వారి చేత స్టిక్కర్లను తొలగి%శీ%చారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీస్, ప్రెస్ విధులకు సంబంధం లేని వారు ఇలా స్టిక్కర్లు వేసుకుంటే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ వెంకటేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మహా గురుకులం" లో పనులు వేగంగా పూర్తి చేయాలి

**బ్రహ్మంగారిమఠం. ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలోని తోట్లపల్లి గ్రామం వద్ద నిర్మించిన అంబేద్కర్ మహా గురుకులం పాఠశాలను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ శుక్రవారం ఉదయం సందర్శించారు ఈ సందర్భంగా మహా గురుకులంలోని విద్యార్థుల తరగతి గదులతో పాటు విద్యార్థులు ఉండబోతున్న హాస్టల్ భవనాలను అక్కడ కావలసిన వసతులను పర్యవేక్షిస్తూ పాఠశాల మొత్తము కలియతిరిగారు ఎమ్మెల్యే అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ మిగిలి ఉన్న అన్ని పనులను చాలా వేగవంతంగా పూర్తి చేయాలని అలాగే మహా గురుకులంలో కావలసిన అన్ని రకాల వసతులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు సీసీ రోడ్లతో పాటు మిగిలిన ప్రాంతాలలో ఉన్న సిమెంట్ రోడ్లను బాత్రూములు పిల్లలు భోజనం చేసే భోజన హాలు తదితర ప్రాంతాలను పర్యవేక్షించారు ఏది ఏమైనా ఈ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు గాని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కానీ కావలసిన అన్ని రకాల వసతు లలో ఏ మాత్రం రాజీ పడవద్దని అన్ని పనులు దగ్గర నుండి నాణ్యతగా చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ పాఠశాల కు వచ్చే విద్యార్థులందరికీ ఇదో దేవాలయంగా కనపడేలా చేయాలని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు

# ఖరీఫ్ కాల పంటలకు బీమా చేయించండి

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె-1,2 రైతు సేవా కేంద్ర పరిధిలోని రైతులు ఖరీఫ్-2025, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం మరియు వాతావరణ ఆధారిత పంట బీమా పథకం ద్వారా ఖరీఫ్ పంట కాలంలో వరి,కంది,జొన్నలు,మినుములు, పసుపు, ఉల్లి, పత్తి,వేరుశనగ, బత్తాయి, అరటి సాగు చేసే రైతులు తమ వంతు భీమా పరిహారాన్ని బ్యాంక్ లు, సీఎస్సీ సెంటర్లు, పోస్ట్ ఆఫీసుల ద్వారా చెల్లించాలని అధికారి సాయి కుమార్ తెలిపారు.పత్తి,వేరుశనగ, బత్తాయి, అరటి సాగు చేసే రైతులు తమ వంతు భీమా పరిహారాన్ని జూలై 15 తేదీ లోపల చెల్లించాలని, వరి,కంది,జొన్నలు,మినుములు, పసుపు, ఉల్లిసాగు చేసే రైతులు తమ వంతు భీమా పరిహారాన్ని జూలై 31 తేదీ లోపల చెల్లించాలని గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయికుమార్ తెలిపారు.రైతు చెల్లించాల్సిన ప్రీమియం వాట 1ఎకరానికివరి - ?84కందులు - ?36జొన్నలు - ? 38మినుములు - ?3పసుపు - ? 180ఉల్లి - ? 90పత్తి - ? 2000వేరుశనగ - ?560బత్తాయి - ?2750అరటి - ?3025 పంట నాటిన ధ్రువీకరణ పత్రం కొరకు మీ పరిధిలోని రైతు సేవా కేంద్ర అధికారిని సంప్రదించండి

## కాంగ్రెస్ పార్టీ హామీలు నమ్మి ఓట్లేస్తే ప్రజలను నట్టేట ముంచారు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



అధికారంలోకి వచ్చిన తర్వాత అహంకారం పెరిగింది.నిరంజన్ రెడ్డి నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం.బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన పలువురు కాంగ్రెస్ నాయకులు. ఘనపూర్ మండలం రుక్కన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ ఏం.రవినాయక్,నాయకులు కె.బాలు నాయక్,కె.రాములు నాయక్,పి.సంతు నాయక్,ఎం. రేఖ్యానాయక్ తదితరులు ఈరోజు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో వారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు,మహిళలకు,వృద్ధులకు,నిరుద్యోగులకు,మహిళలకు ఇచ్చిన హామీలు నమ్మి కె.సి.ఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలను రెట్టింపు చేసి ఇస్తామని చెబితే నమ్మి మోసపోయామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అహర్నిశలు కృషి చేస్తే సంక్షేమ పథకాలు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు భీమా,బోనస్,మహిళకు 2500,వృద్ధులకు 4000ఆసరా పింఛన్లు,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,ఉద్యగాలు కల్పించడంలో ఘోరంగా విఫలం అయ్యిందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అహంకారం పెరిగి పని చేసిన నాయకులను నిర్లక్ష్యం చేస్తుందని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిన నేటికి ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల నిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడ్డదని అందుకే కార్మికులకు,కర్షకులకు,రైతులకు,మహిళలకు, విద్యార్థుల ,హరిజన,గిరిజన,బడుగు,బలహీన,మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన బి.ఆర్.యస్ పార్టీలో చేరుతున్నామని గౌరవ నిరంజన్ రెడ్డి నాయకత్వములో మా మండలాన్ని,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్,పార్టీ అధ్యక్షులు రాళ్ళ.కృష్ణయ్య,మాజీ సర్పంచులు నార్య నాయక్, పిన్యా నాయక్,శ్రీను నాయక్,మన్యం గౌడ్,పెంకుల. ఆంజనేయులు,గోత్ర కృష్ణ,చిట్యాల.రాము పాల్గొన్నారు.

## మొహర్రం వేడుకలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మొహర్రం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జొన్నగిరి సబ్ ఇన్స్పెక్టర్ యన్.సి మల్లికార్జున అన్నారు.గురువారం సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామాలలో మొహర్రం వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి గొడవలు లేకుండా చేసుకోవాలని ఆయన తెలియజేశారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొహర్రం పండుగకు పోలీసుల నుండి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.అనుమతి లేకుండా వేడుకలను నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గ్రామాలలో శాంతిభద్రత పరిరక్షణ కొరకే ఈ నిబంధనలను పోలీసులు ఏర్పాటు చేశారని జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున తెలియజేశారు.

# పొంచి ఉన్న ప్రమాదం

**ప్రమాదకరమని తెలిసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**.. కౌతాళం ఉదయం న్యూస్::**



మండల కేంద్రంలో విద్యుత్ వైర్లు ప్రమాదంగా ఉన్న విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
తలారి గేరి ఐదవ వార్డులో విద్యుత్ స్తంభానికి మరియు విద్యుత్ తీగలకు పాకు కొని పోయిన చెట్టు కొమ్మలు విద్యుత్ అధికారులు మాత్రం చూసి చూడకున్నట్టు ఉంటున్నారని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న చూసి చూడనట్టు పోతున్నారుని కాలనీ వాసులు వాపోతున్నారు.వర్షాకాలం. గాలి కాలం ఎక్కువగా గాలి వచ్చిందంటే వైరు తెగిపడి ప్రాణహాని జరుగుతుందని విద్యుత్ అధికారులపై కాలనీవాసులు మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తెరుకొని వెంటనే చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుచున్నారు.

# రాయలసీమ రైతు వ్యతిరేకి సీమ రాజకీయ నాయకత్వమే

**రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ.**

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



గోదావరి, బనకచర్ల వల్ల నష్టపోయేది రాయలసీమ రైతేనని రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ అన్నారు. ఈరోజు మైదుకూరులో సమితి మైదుకూరు నియోజకవర్గ, పట్టణ నాయకులతో కలిసి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత ఆంధ్రప్రదేస్ ను పాలించినది,పాలిస్తున్నది రాయలసీమ రాజకీయనాయకత్వంమేనైనా రాయలసీమ రైతుకు అన్నా యమే జరుగుతుంది. గానిన్యాయం జరగడం లేదని రాయలసీమలో ఉన్న పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించకపోగా రాయలసీమ రైతు నష్టపోయేందుకే పోలవరం, గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల పూర్తికి అధిక నిధులు కేటాయించి సంస్థ గుత్తేదార్ ద్వారా ఆర్థిక లబ్ది పొందేందుకు గోదావరి, బనకచర్ల నిర్మాణం చేపడుతున్నారని ఈ ప్రాజెక్టు వల్ల రాయలసీమ రైతుకి లాభం కన్నా200 టీఎంసీల నష్టమే జరుగుతున్నది ఈ విషయమై ఏ రాజకీయ పార్టీ కూడా రైతులను ఏకం చేసి ఉద్యమించేందుకు ముందుకు రా పోకపోవడం చాలా దురదృష్టమని వెంటనే రాయలసీమలో ఉన్న ప్రజాసంఘంగాలన్ని కూడా ఏకమై గోదావరి,బనకచర్ల ప్రాజెక్టు పైన ఉద్యమించాలని రమణ గారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి మైదుకూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షుడుచొక్కం సంజీవ రాయుడు, సమితి పట్టణ అధ్యక్షుడు కానగూడూరు రామ్మోహన్, సభ్యులు పిండి మిషన్ సుబ్బరాయుడు, సామీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్ లు అందజేస్తున్న డి. ఎస్. పి కె. నరసింహమూర్తి

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 26**




మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించాలి . డి.ఎస్.పి. నరసింహమూర్తి,
సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం శ్రీకాళహస్తి స్థానిక కార్యాలయం నందు ఉచిత టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆర్య వర్క్ మరియు బ్యూటిషన్ శిక్షణలు పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీకాళహస్తి డిఎస్పి ఏ నరసింహామూర్తి మరియు కే భాగ్యలక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్ లో చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు ఈ సందర్భంగా డి.ఎస్.పి నరసింహమూర్తి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించాలని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని తెలిపారు ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావును మరియు సంస్థ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంజి బాలాజీ కుసుమ గణేష్ ఎస్ వనజ ఏ డబ్ల్యు డబ్ల్యు గారు ప్రముఖ కళాకారులు లక్ష్మయ్య, పిల్లారి బత్తినయ్య, మల్లికార్జున్ అడ్వకేట్ ఎస్బిఐ రిటైర్డ్ మేనేజర్ వెంకటేశ్వర్లు అనిల్ కుమార్ విజయలక్ష్మిసంగీతారావు వరలక్ష్మి చైతన్య యాస్మిన్ షాహిన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించిన :

**సర్పంచ్ లక్కాకుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పనులు:**

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ళ : -మండల కేంద్రంలోని పలు వార్డులలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను ఈవో అశ్విని కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఆధ్వర్యంలో దేగల పేట జండా పేట కుమ్మరిపేట తదితర కాలనీలలో డ్రైనేజీ తొలగింపు చెత్త చెదారం ఏరివేత మురికి నీటి నిలువలను నిర్మూలించుట తదితర పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయని సర్పంచ్ చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నివాస ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో ఆటంకం లేకుంటే మురికి నీటి నిలువ ఉండదని దుర్వాసన లేకుండా దోమలు ఉత్పత్తి జరగకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. నిర్దేశించిన పనులను పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్నారా లేదా అని పరిశీలించడమే కాకుండా పనులను ఆదేశిస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు ప్రతి కుటుంబం కట్టుబడి ఉండాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులకు గురి కాకుండా ప్రభల కుండా ఉండేందుకు గ్రామ ప్రజలు సురక్షితమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్య మేలుకువలు పాటించాలని ఈవో అశ్విని కుమార్ సూచించారు.

# బ్రహ్మంగారి మఠాన్ని అభివృద్ధి పదం లోకి తీసుకొస్తా

**నాలుగు రోడ్ల సర్కిల్ తో పాటు ప్రధాన రోడ్ లో ఉన్న ఇరువైపుల షెడ్లను తొలగించాలి**

**వ్యాపారులు సహకరించాలి**

**డ్రైనేజీతోపాటు ఇతర పనులకు ఎస్టిమేషన్ వేయండి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**

**ప్రధాన వీధుల్లో పర్యటించిన శాసనసభ్యులు సుధాకర్ యాదవ్**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



భూత భవిష్యత్తు వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధి నిష్ట వహించిన ప్రాంతం బ్రహ్మంగారి మఠం అని ఆ మఠాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే తన ధ్యేయమని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు శుక్రవారం బ్రహ్మంగారి మఠం మండలంలో పర్యటించిన ఆయన మధ్యాహ్నవేళ దేవస్థానం ప్రధాన వీధులతో పాటు నాలుగు రోడ్ల సర్కిల్లో కలియతిరిగి ఆయా ప్రాంతాలలో ఉన్న రేకుల షెడ్ల తోపాటు వివిధ రకాలైన బంకులను అన్నిటిని తక్షణమే తొలగించి చదును చేయించాలని ఆయన దేవాలయ అధికారులతో పాటు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఆ సంబంధిత షెడ్ల యజమానులు కూడా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా తామే తొలగిస్తామని ఎమ్మెల్యేకు చెప్పడం హర్షించదగ్గ విషయం అన్నారు మొదటగా వ్యాపారులందరూ దేవస్థానం అభివృద్ధి కోసం సహకరించాలని శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు నాలుగు రోడ్ల కూడలితోపాటు ప్రధాన రహదారిలో కొన్ని షెడ్లను తొలగించాలని మిగిలిన వాటిని కూడా వ్యాపారులు స్వచ్ఛందంగా తీసేసుకోవాలని అలాకానిపక్షంలో అధికారులు వారితో మాట్లాడి తొలగించి చదును చేయించాలని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా శాశ్వత ప్రాతిపదికన భవిష్యత్తులో ఎప్పుడూ కూడా వర్షపు నీటితో ఇబ్బందులు రాకుండా ఉండే విధంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన ఎస్టిమేషన్లను తయారు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారి కి ఆదేశాలు జారీ చేశారు దీంతో అక్కడే ఉన్న ఇంజనీరింగ్ అధికారులు కూడా ఇప్పటికే వాటికి సంబంధించిన పనులు ప్రారంభించామని వీలైనంత త్వరలో ఎస్టిమేషన్లు తయారు చేసి తమకు అందజేస్తామని అధికారులు తెలిపారు నాలుగు రోడ్ల కూడలిలో ప్రస్తుతానికి తాత్కాలిక బస్సు సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు అంతేకాకుండా భవిష్యత్తులో ఆర్టీసీ బస్టాండ్ ను శాశ్వతంగా నిర్మించేందుకు స్థల పరిశీలనలో ఉన్నామని ఆ స్థలాన్ని గుర్తించిన తరువాత ఆ ప్రాంతంలో బస్సు స్టాండ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు అదేవిధంగా మఠం ప్రధాన రహదారి కి ఇరువైపుల ఉన్న వ్యాపారులందరికీ వారి వారి స్థానంలో కాకున్నా మరొకచోటైన వారి వ్యాపారానికి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా రూములను ఏర్పాటు చేయాలని ఆయన దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులతో పాటు దేవస్థానం అధికారులకు ఇటు ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు భవిష్యత్తులో ముఖ్యంగా ఆరాధన ఉత్సవాలలో రథోత్సవం జరిగే సమయమున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్లను బాగా వెడల్పు చేయాలని ఆయన కితాబిచ్చారు తద్వారా అటు వ్యాపారులకు ఇటు దేవస్థానాలకు ఆదాయం కూడా పెరుగుతుందని వచ్చిన భక్తాదులు బాగా సేద తీరేందుకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు ఇప్పుడు నిర్మించబోయే రూములు కూడా శాశ్వత ప్రాతిపదికన ఉంటే చాలా బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు అందుకు తగ్గట్టుగానే బ్రహ్మంగారిమఠం బిట్ పర్సన్ తో పాటు ఎండోమెంట్ అధికారులతో కూడా తాను మాట్లాడతానని ఆయన తెలిపారు ఇప్పటికైతే డ్రైనేజీకి సంబంధించిన అన్ని ఎస్టిమేషన్లను తయారు చేయాలని సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న రేకుల షెడ్డు అన్నిటిని తొలగించి చదును చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు చదును చేయించాక ఎక్కడ రూములను వేయాలో ఎక్కడ తాత్కాలిక బస్సు షెల్టర్ నిర్మించాలో ఆలోచన చేద్దామని ఎమ్మెల్యే అటు వ్యాపారులతోనూ ఇటు అధికారులతోనూ చెప్పారు శాసనసభ్యుల వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి సాంబశివారెడ్డి పూజా శివయ్య మల్లేపల్లి సుధాకర్ సర్పంచ్ భర్త నారాయణ భూపతి నాయుడు ప్రొద్దుటూరు మిల్లు శ్రీను ఇతర మండలాలైన చాపాడు దువ్వూరు, మైదుకూ రు తదితర మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతోపాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు కూడా

# స్కిన్ కేర్‌తో.. కొరియన్ గ్లాసీ లుక్ సొంతం చేసుకోండి..!





కొరియన్ సినిమాలు, సిరీస్‌లు అంటే యువతలో మంచి క్రేజ్ ఉంటుంది. ఇక కొరియన్ అమ్మాయిల అందానికి ఎట్రాక్ట్ అవ్వనివారుండరు. అమ్మాయిలందరికీ.. కొరియన్ భామల్లా గ్లాసీ స్కిన్ సీక్రెట్‌తో మెరిసిపోవాలని కోరుకుంటారు. కొరియన్స్‌లా మృదువైన, స్పాట్‌లెస్ బ్యూటీ పొందడానికి స్కిన్‌కేర్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అందాన్ని సంరక్షించుకోవడానికి.. కొరియన్స్ ఎలాంటి స్కిన్‌కేర్ పాటిస్తారో ఈ స్టోరీలో చూద్దాం.?

బియ్యం కడిగిన నీళ్లు.. మనం ముఖం శుభ్రం చేసుకోవడానికి ఫేస్‌వాష్‌లు, రకరకాల సబ్బులు వాడుతుంటాం. కాని కొరియన్ అమ్మాయిలు మాత్రం రైస్ వాటర్‌ను ఫేస్ వాష్‌గా వాడుతుంటారు. రైస్‌వాటర్ చర్మాన్ని ఎక్కువకాలం హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది న్యాచురల్ క్లెన్సర్‌లా పనిచేస్తుంది. మీరు రైస్ వాటర్ తయారు చేసుకోవడానికి, ఒక కప్పు నీటిలో ఒక చెంచా బియ్యం వేసి అరగంట నాననివ్వాలి. ఆ తర్వాతా నీటిని వడకట్టి ముఖం శుభ్రం చేసుకోండి. ఈ నీటిని ఫేస్‌వాష్‌గా ఉపయోగిస్తే.. ముఖం తేమగా, హైడ్రేట్‌గా ఉంటుంది.

గ్రీన్‌టీ.. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడమే కాకుండా చర్మాన్ని డిటాక్సిఫై చేస్తుంది. గ్లాస్ నీటిలో రెండు టీ స్పూన్ల గ్రీన్ టీ పొడి వేసి మరిగించి చల్లారనివ్వాలి. దీన్ని బ్రిడ్జ్ ఐస్ క్యూబ్ ట్రేలో పోసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఈ ఐస్ క్యూబ్స్‌తో చర్మంపై బాగా మసాజ్ చేస్తే రంధ్రాలు తెరుచుకుని అందులోని మలినాలు విడుదలవుతాయి. ఇది కళ్లు, ముఖం వాపులు తగ్గి చర్మం కాంతివంతంగా, మెరిసిపోతుంది.?




తేనె, నిమ్మరసం మాస్క్.. నిమ్మరసం, తేనె మాస్క్.. చర్మంపై పేరుకున్న మలినాలను, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. తేనె చర్మానికి తేమనందిస్తుంది. నిమ్మరసం టాన్ తొలగించి, స్కిన్ టోన్ లైట్ చేస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసంలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి.. 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మృదువుగా మర్దన చేయండి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. వారానికి రెండు సార్లు ఈ ప్యాక్ అప్లై చేస్తే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మం మీ సొంతం అవుతుంది.

గ్లోయింగ్ స్కిన్.. కొరియన్ మహిళలు తమ చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుకోవడానికి పెరుగును ఎక్కువగా ఉపయోగిస్తారు. చర్మ సంరక్షణలో పెరుగు చాలా ముఖ్యమైన భాగం. పావు టేబుల్ స్పూన్ కస్తూరి పసుపులో రెండు టేబుల్ స్పూన్ల పెరుగు కలపండి. తర్వాత మృదువుగా మసాజ్ చేసి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది పొడి చర్మం ఉన్నవారి సహాయపడుతుంది. పెరుగు చర్మాన్ని హైడ్రేట్‌గా, తేమగా ఉంచుతుంది.

బంగాళదుంప.. స్కిన్ కేర్, ఫేస్ కేర్ అని చెప్పినప్పుడు మన దృష్టి అంతా ముఖంపైనే ఉంటుంది తప్ప కళ్ల గురించి పెద్దగా ఆలోచించం. బంగాళదుంపను తొక్క తీసి.. సన్న ముక్కలుగా కట్ చేయండి. వీటిని కళ్లపై ఉంచి రెస్ట్ తీసుకోండి. ఇలా చేస్తే.. కళ్లు రిలాక్స్ అవుతాయి, డార్క్‌సర్కిల్స్ దూరం అవుతాయి.

నైట్ మాస్క్.. కొరియన్లు.. రాత్రిపూట నిద్రపోయే ముందు ముఖాన్ని శుభ్రం చేసుకుని.. ఆలోవెరా జెల్‌ను అప్లై చేసుకుంటారు. ఆ మరిసటి రోజు చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటారు. ఈ స్కిన్‌కేర్ చర్మ గాయాలు, నల్ల మచ్చలు, దురదలు, చర్మ సమస్యలను నయం అవుతాయి. కలబంద చర్మానికి పోషణ అందిస్తుంది.

షీట్‌మాస్క్.. కొరియన్ మహిళల చర్మ సంరక్షణలో షీట్ మాస్క్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ షీట్ మాస్క్‌లు చర్మం పొడిబారకుండా చేస్తాయి, చర్మాన్ని ఎల్లవేళలా హైడ్రేట్‌గా ఉంచుతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ షీట్ మాస్క్‌లు చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మానికి తేమనందించి, మృదువుగా మారుస్తాయి. ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారు చేసేయండి..!గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.




## వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్..

వర్షాకాలం వచ్చిందంటే చాలు.. చాలా మంది స్పైసీ ఫుడ్ తీసుకోవడానికి ఇష్టపడతారు. కానీ, నిజానికి ఇది మంచిదేనా పూర్తి వివరాలు తెలుసుకోండి. వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తింటున్నారా.. ఈ సమస్యలు తప్పవు..

స్పైసీ ఫుడ్ ఆరోగ్యానికి అంత మంచిది కాదని చెబుతారు. మన ఇండియా ఫుడ్‌లో ఉప్పు, పులుపు, కారం ఉండాలనుకుంటాం. ముఖ్యంగా ఘాటైన మసాలా దినుసుల సువాసన వంటకాలకు ప్రత్యేక రుచిని ఇస్తుంది. నాలుకని ఆహ్లాదపరుస్తుంది. ఇండియాలో చాలా మంది మసాలా, కారాన్ని ఎక్కువగా తింటారు. ఇవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీని వల్ల నష్టాలు ఏంటో తెలుసుకోండి.






గుండెకి.. గుండె సమస్యలు ఇటీవల కాలంలో చాలా ఎక్కువయ్యాయి. గుండె సమస్యల్ని తగ్గించడానికి మన లైఫ్‌స్టైల్ కీ రోల్ పోషిస్తుంది. హైబీపి, హై కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. ఇలాంటి కారణాలు ప్రమాదకరమైన గుండెపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఉప్పగా ఉండే ఆహారాలు రక్తపోటుపై ఎఫెక్టివ్ ప్రభావాలను చూపుతాయని అనేక అధ్యయనాలు చూపించినప్పటికీ, మరిన్ని అధ్యయనాలు అవసరం. అలాగే స్పైసీ ఫుడ్స్ కొలెస్ట్రాల్‌కి మంచివని చెబుతారు.

జీవక్రియ.. మీరు తీసుకునే ఆహారాలు జీవక్రియని ఎఫెక్ట్ చేస్తాయి. మీరు తీసుకునే ఫుడ్స్, డ్రింక్స్ శక్తిగా మారుతుంది. మీ మెటబాలిజం ఎంత ఎక్కువైతే అంత ఎక్కువ శక్తి ఉంటుంది. మసాలా ఫుడ్స్ జీవక్రియని పెంచుతాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. అదే విధంగా, ఇది రోజంతా కేలరీలను తినడాన్ని తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యం.. అయితే, ఉప్పు, స్పైసీ ఫుడ్స్ గట్ హెల్త్‌కి మంచివని చెబుతారు. నిజానికీ, కాలేయంలో చాలా బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు ఉంటాయి. సమతుల ఆహారం తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని, జీర్ణక్రియని బ్యాలెన్స్ చేయొచ్చు. స్పైసీ ఫుడ్స్ గట్‌లోని చెడు బ్యాక్టీరియా తగ్గించి మంచి బ్యాక్టీరియాని పెంచుతాయి. నొప్పి నివారిణి.. అవును, స్పైసీ ఫుడ్స్ నొప్పి నివారిణిగా పనిచేస్తాయి. అధ్యయనాల ప్రకారం, స్పైసీ ఫుడ్స్ ఆస్టియో ఆర్థరైటిస్, డయాబెటిస్ ఉన్నవారిలో నొప్పిని తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. స్పైసీ ఫుడ్స్ తీసుకోవడం ఇష్టమే అయినప్పటికీ, దీని వల్ల ఆరోగ్యానికి అంత మంచిది కాదని గుర్తుంచుకోండి. ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి ఉన్న వారు స్పైసీ ఫుడ్స్ తింటే సమస్యలొస్తాయి. దీని వల్ల గుండెల్లో మంట, అతిసారం, వికారం, కడుపునొప్పి సహా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

## ఈ పాలు రోజూ తాగితే..






ఈ పాలు రోజూ తాగితే.. బరువు తగ్గడమే కాదు ఎముకలు బలంగా ఉంటాయ్..! ఈ మధ్యకాలంలో మొక్కల ఆధారిత ఆహారం బాగా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారు, జంతు ప్రేమికులు.. ఆవు, గేదె పాలు, గుడ్లు వంటి జంతు ఉత్పత్తులకు దూరంగా ఉంటున్నారు. ఆవు, గేదె పాలకు బదులుగా.. సోయా పాలు, బాదం మిల్క్, కొబ్బరి పాలు తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువమంది బాదం పాలను ఇష్టపడుతుంటారు. బాదం పోషకాల స్టోర్ హౌస్. దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి, లాక్టోస్ ఫ్రీ. బాదం పాలు రోజూ తాగితే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.

కాల్షియం రిచ్.. బాదం పాలలో కాల్షియం మెండుగా ఉంటుంది. ఇది రోజువారీ అవసరాలలో 37% వరకు అందిస్తుంది. ఇది సాధారణ పాల కంటే కూడా ఎక్కువ. బాదంలో విటమిన్ డి కూడా సమృద్ధిగా ఉంటుంది. విటమిన డి కాల్షియం శోషణకు సహాయపడుతుంది. విటమిన్ డి, కాల్షియం ఎమకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. మెగ్నీయం మెండుగా.. బాదం పాలలో మెగ్నీషియం కూడా అధికంగా ఉంటుంది. . మెగ్నీషియం కండరాల పనితీరు, రక్తంలో చక్కెర నియంత్రణ, హైపర్‌టెన్షన్ కంట్రోల్ చేయడానికి, ఎముక, ప్రొటీన్, ఏర్పడటానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బాదం పాలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనిలో ఆరోగ్యకరమైన, అసంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బాదం పాలు కాఫీ మరియు టీలకు కూడా గొప్ప ప్రత్యామ్నాయం. బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. బాదం పాలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను అంతగా పెంచదు. ఈ పాలలో కార్బోహైడ్రేట్లు ఉండవు, ఇది రక్తంలో చక్కెర, ఎనర్జీ స్పైక్‌లకు తగ్గిస్తుంది. బాదంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్, పీసీఓఎస్‌తో బాధపడేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు అంటున్నారు.యాంటీఆక్సిడెంట్ రిచ్.. బాదం పాలలో విటమిన్ ఇ మెండుగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తుంది. ఇది శరీర కణాలు ఫ్రీ రాడికల్స్ కారణంగా దెబ్బతినకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తినీ మెరుగుపరుస్తుంది.

## పరగడపున వెల్లుల్లి తింటే



బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించాలి. అందులో ఒకటి వెల్లుల్లి తినడం. బరువు తగ్గడమనేది చాలా ముఖ్యం. అదే విధంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించడం కూడా కష్టమైన పని. ఎంతో కష్టపడితేనే బెల్లీని తగ్గించుకోవచ్చు. ప్రతి ఒక్కరికి బరువు తగ్గించే జర్నీలో ఫుడ్, వర్కౌట్ కీ రోల్ పోషిస్తాయి. 70 శాతం ఆహారంతో, 30 శాతం వర్కౌట్‌ని బరువు తగ్గించుకోవచ్చు. అలాంటి బరువు తగ్గించే పదార్థాల్లో వెల్లుల్లి కూడా ఒకటి.వెల్లుల్లితో బెనిఫిట్స్.. వెల్లుల్లి తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇది రక్తనాళాల్లో సజావుగా రక్త సరఫరా చేస్తుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. రక్తనాళాలు దెబ్బతినకుండా కాపాడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెల్లుల్లిలో విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉన్నాయి. కాబట్టి, వెల్లుల్లిని తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

వెల్లుల్లిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకుంటే అధిక బరువు తగ్గుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేసి విసిగిపోతే.. ఈ టిప్ ఫాలో అవ్వండి. దీని కోసం పరగడపున వెల్లుల్లి తీసుకోవాలి. దీని వల్ల బాడీ ఫ్యాట్ తగ్గుతుంది. మీ శక్తి స్థాయిని పెంచి అదనపు కేలరీలని తగ్గిస్తుంది.

జీవక్రియ.. వెల్లుల్లిలోని పోషకాలు జీవక్రియని పెంచుతాయి. దీంతో బరువు తగ్గడం ఈజీ అవుతుంది. వెల్లుల్లిని ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అతిగా తినకుండా చూస్తుంది. ఈ రెండు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలా వెల్లుల్లి తినడం వల్ల అతిగా తినే అలవాటు కూడా దూరమవుతుంది.



# సూర్యకాంతం పాత్రలు సజీవ శిల్పాలు

గయ్యాళి పాత్రలు అనగానే తెలుగు ప్రేక్షకులకు ఠక్కున గుర్తుకువచ్చే పేరు సూర్యకాంతం. ఓర చూపులు చూస్తూ, ఎడంచెయ్యి విసురుతూ కుడిచెయ్యి నడుం మీద నిలబెట్టి ఆమె చెప్పిన సంభాషణా చాతుర్యం, అంతలోనే వెక్కిరిస్తూ, అంతలోనే కల్లబొల్లి కబుర్లతో, వెక్కి వెక్కి వెక్కి ఏడుస్తూ వెండి తెరపై విభిన్న పాత్రల కు జీవం పొందింది ఎవరూ అంటే అది పాటతరం సహజ నటి సూర్యకాంతం అని వేరే చెప్పనక్కర లేదు. సూర్యకాంతాన్ని హాస్య నటీమణిగా ముద్ర వెయ్యడానికి లేదు. ఆమె ప్రత్యేకంగా హాస్యం చెయ్యక పోయినా ఆమె సంభాషణ చెప్పే తీరు, నవ్వు తెప్పిస్తుంది, చేసే చేష్టలు కోపం తెప్పిస్తాయి. అలా అని ఆమె దుష్టపాత్రధారిణి అని కూడా అనలేం. సహాయ నటి అనే అనాలి. తెలుగు సినిమాల్లో గయ్యాళి పాత్రల్లో తన సహజ నటనతో ఆమె ప్రాచుర్యం పొందింది. గయ్యాళి అత్తకి మారుపేరు సూర్యకాంతం అనిపించుకుంది. ఆమె ధరించిన అత్త పాత్రలు సజీవ శిల్పాలు. సహజ నట కళా శిరోమణి, హాస్య నట శిరోమణి, బహుముఖ నటనా ప్రవీణా, రంగస్థల శిరోమణి సూర్యకాంతం తూర్పు గోదావరి జిల్లా కాకినాడ దగ్గరున్న వెంకట కృష్ణరాయ పురంలో 1924 అక్టోబర్ 28న తన తల్లితండ్రులకు 14వ సంతానంగా జన్మించింది. ఆరేళ్ళ చిన్న వయసు లోనే పాడటం, నాట్యమాడటం నేర్చుకొంది. పెరిగే వయసులో హిందీ సినిమా పోస్టర్లు బాగా ఆకర్షించాయి.

సినిమాల్లో నటించాలనే కోరిక ఆపుకోలేక చెన్నై చేరుకొంది. మొదట జెమిని స్టూడియో నిర్మించిన చంద్రలేఖ సినిమాలో డాన్సర్ గా అవకాశం వచ్చింది. అప్పట్లో నెలకు 65 రూ. జీతం ఇవ్వబోతే నిర్మాతతో తన అసంతృప్తిని తెలియ బరచిన మీదట 75 రూపాయలు చేశారు. తరువాత ధర్మాంగద (1949)లో ఆమెది మూగవేషం. ధర్మాంగద టైములో చిన్నా చితకా వేషాలు వేసినా తరువాత లీలా కుమారి సాయంతో మొదటిసారిగా నారద నారది సినిమాలో సహాయ నటిగా అవకాశం వచ్చింది. చిన్న చిన్న పాత్రలు నచ్చక జెమినీ స్టూడియో నుంచి బయటకు వచ్చేసింది. మనసులో బొంబాయికి వెళదామని ఉన్నా అందుకు ఆర్థిక స్తోమత సరిపోక ఆ ఆలోచనను విరమించుకొంది. ఆ పరిస్థితిలో సహాయ నటిగా గృహప్రవేశం సినిమాలో మంచి అవకాశం వచ్చింది. తరువాత తన కల అయిన హీరోయిన్ వేషం సౌదామిని చిత్రం ద్వారా వచ్చింది. కానీ ఆ సమయంలో కారు ప్రమాదం జరిగి ముఖానికి గాయం అవడంతో ఆ అవకాశం తప్పి పోయింది. బాగైన తరువాత సంసారం చిత్రంలో మొట్టమొదటి సారిగా గయ్యాళి అత్త పాత్ర వచ్చింది. తరువాత తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా తెలుగు సినీ అభిమానుల గుండెల్లో నిలిపోయేలా జీవితాంతం అవే పాత్రలలో నటించింది. అసలు సంసారం చిత్రం తరువాత బొంబాయికి చెందిన ఒక నిర్మాత ద్వారా హీరోయిన్ గా అవకాశం వచ్చింది.

కానీ తనకు అవకాశం రాక ముందే ఇంకొక హీరోయిన్ ను పెట్టుకొని తీశేసారని తెలియడంతో, "ఒకరి బాధను నా సంతోషంగా తీసుకోలేను" అని ఆ సినిమాను నిరాకరించింది. కోడరికం సినిమా ఆమెకు ఎంతో పేరు తీసుకొచ్చింది. బి.నాగిరెడ్డి, చక్రపాణిలు ఆమె లేకుండా సినిమాలు తీసేవారు కారు. హైకోర్టు జడ్జి పెద్దిబొట్ల చలపతిరావు ను 1950లో వివాహ మాడారు. ఆ రోజుల్లోని అనేక సాంఘిక చిత్రాల్లో రేలంగి - సూర్యకాంతం, రమణారెడ్డి - సూర్యకాంతం, ఎస్.వి.రంగారావు - సూర్యకాంతం- జంటలు, వాళ్ల దృశ్యాలు గుర్తుకు తెచ్చుకుని ఇవాళ కూడా హాయిగా నవ్వుకోవడం కద్దు. కొత్త సినిమా వస్తూంటే అందులో సూర్యకాంతం వుందా? అని ప్రేక్షకులూ, తారా గణంలో సూర్యకాంతం వున్నట్టేగదా? అని సినిమా డిస్ట్రిబ్యూటర్లూ - ఎదురు చూసేవారు. చక్రపాణి (1954), దొంగరాముడు (1955), చిరంజీవులు (1956), తోడికోడళ్లు (1957), అత్తా ఒకింటి కోడలే (1958), ఇల్లరికం (1959), భార్యాభర్తలు (1961), గుండమ్మ కథ (1962), కులగోత్రాలు (1962), దాగుడు మూతలు (1964), అత్తగారు-కొత్తకోడలు, మూహూర్తబలం (1969) లాంటి మరపురాని ఎన్నో సినిమాలలో నటించింది. నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు ఒకసారి టెలివిజన్ ఇంటర్వ్యూలో..."నువ్వు తెలుగు భాషకు చేసిన అన్యాయం ఒకటుంది.

'సూర్యకాంతం' అనే చక్కని పేరు ఇంకెవరూ పెట్టుకోకుండా చేశావు" అని ఆమెతో చమత్కారంగా అన్నానని చెప్పాడు. వ్యక్తిగా సూర్యకాంతం గయ్యాళి కానేకాదు - మామూలు మనిషే. ఏ సమావేశాలకో, సినిమా ఉత్సవాలకో ఆమె వెళ్లినప్పుడు ఆటోగ్రాపుల కోసం వెళ్లే స్త్రీలు సూర్యకాంతం దగ్గరకి వెళ్లడానికి భయపడేవారు. ఐతే ఆమె నికార్సయిన మనిషి, కచ్చితమైన మనిషి, సహృదయం గల మనిషి, సహాయపడే మనిషి. ఆమె శుభ్రంగా కడుపునిండా తినేది, పదిమందికీ పెట్టేది. షూటింగ్‌కి వచ్చినప్పుడల్లా - తనతో ఏవో తినుబండారాలు తీసుకు రావడం, అందరికీ పెట్టడం అలవాటు. ఇలాంటి అలవాటు సావిత్రి, కృష్ణకుమారి, జానకి వంటి నటీ మణులకీ వుండేది. షూటింగుల్లో జోకులు చెప్పడం, సూర్యకాంతం సరదాల్లో ఒకటి. ఓ సినిమాలో నాగయ్యను నానా మాటలూ అని, నోటి కొచ్చిన తిట్లు తిట్టాలి. షాట్ అయిపోయాక ఆయన కాళ్లమీద పడి 'అపరాధం - క్షమించండి!' అని వేడుకుంది. 'పాత్ర తిట్టిందమ్మా, నువ్వెందుకు బాధపడతావూ? లే!-' అని నాగయ్య లేవనెత్తితే, కన్నీళ్లు తుడుచుకున్న భక్తీ, సెంటిమెంటూ ఆమెవి. దబాయింపూ, కచ్చితత్వమూ ఉన్న మనిషే అయినా, మనసు మాత్రం వెన్న, సున్నితం. అవసరమైన వాళ్లకి ఆర్థిక సహాయం చేసేదిగాని అనవసరం అనిపిస్తే మాత్రం 'పూచికపుల్ల' కూడా విదిలించేది కాదు. మొహమాట పడకుండా తనకి రావాల్సిన పారితోషకాన్ని అడగవలసిన నిర్మాతల్ని గట్టిగా అడిగేది. ఆమె అందర్నీ నమ్మేది కాదు. తన కారు రిపేరుకొస్తే ఎంత పెద్ద రిపేరైనా, మెకానిక్ ఇంటికొచ్చి తన కళ్లముందు చెయ్యవలసిందే - ఎంత 'ఎక్స్‌ట్రా మనీ' అయినా తీసుకోనీ గాక. చివరి దశలో వేషాలు తగ్గిపోయినా, చివరి దాకా నటిస్తూ ఉండాలనే కోరుకునేది.

# నిబద్ధతకు ప్రతిరూపం రాఘవాచారి

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, విలువలు, నిబద్ధతతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచిన పాత్రికేయులు, సంపాదకులు చక్రవర్తుల రాఘవాచారి. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేశారు. రాఘవాచారి స్వస్థలం వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతాపురం. 1939 సెప్టెంబరు 10న ఆయన జన్మించారు. నిబద్ధతత, విలువలతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచారు. తెలుగు పబ్లిక్ రచయితల్లో నిరుప మానమైన మేధావి చక్రవర్తుల రాఘవాచారి, తెలుగు, ఇంగ్లీష్ సంస్కృత భాషల్లో పండితులు. పాత్రికేయుడు, సీనియర్ జర్నలిస్ట్. 1972 నుండి 2005 వరకు విశాలాంధ్రలో సంపాదకుడిగా పనిచేశారు. ఆయన మూర్తీభవించిన నిజాయితీ పరుడు. ఆయన వృత్తిలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. అయిదో ఏటి నుంచి ప్రబంధాలు, ప్రాచీన కావ్యాలు రామాయణ మహా భారతాలు చదివారు. ఆయనకు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ నేర్పడానికి ముగ్గురు ఉపాధ్యాయులను నియ మించారు. సంస్కృతం నేర్చు కోవడానికి ఆయనను ఆంధ్ర ప్రాంతంలోని పొన్నూరు పంపించారు. వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతా పురం గ్రామంలో జన్మించిన రాఘవాచారి సికింద్రాబాద్ సమీపంలోని లాలాగూడ రైల్వే పాఠశాలలో 11వ ఏట అయిదో తరగతిలో చేరారు. 1953 నుంచి విశాలాంధ్ర చదవడం ప్రారంభించారు. నిజాం కళాశాలలో పి.యు.సి.లో చేరి, ఉస్మానియా విశ్వవిద్యాలయం 6వ ర్యాంకు సాధించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీలో చేరారు. కానీ ఇంజనీరింగు రెండో సంవత్సరంలోకి వచ్చేటప్పటికి ఆయనకు చదువు మీద ఆసక్తి తగ్గింది. వరంగల్ వెళ్లి బీఎస్సీలో చేరారు. కమ్యూనిస్టు పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో చేరారు. కళాశాల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసి అద్భుతమైన మెజారిటీతో గెలిచారు. పట్టభద్రుడైన తరువాత హైదరాబాద్ వచ్చి న్యాయశాస్త్రం చదివారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రతినిధిగా లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్ష స్థానానికి పోటీ చేశారు. అప్పుడు విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. ఇంగ్లీష్ చదువుతున్న ఎస్. జైపాల్ రెడ్డి వంటి వారు తీవ్రమైన వ్యతిరేక ప్రచారం చేసినా రాఘవాచారి అఖండ విజయం సాధించారు. న్యాయ శాస్త్రంలో పట్ట భద్రుడైన తరువాత ఎల్.ఎల్.ఎం. చేశారు. 1969-71 మధ్య ఆయన ఢిల్లీ నుంచి వెలువడే వామపక్ష అనుకూల ఇంగ్లీష్ పత్రిక విలేకరిగా పని చేశారు. 1971లో ఆయన విజయవాడ వెళ్లి విశాలాంధ్రలో చేరారు. కొద్ది కాలానికే ఆ పత్రికకు సంపాదకుల య్యారు. 28 ఏళ్ల సుదీర్ఘ కాలం విశాలాంధ్ర సంపాదకులుగా ఉన్నారు. ఆయన సంపాదకీయాలు సూటిగా, స్పష్టంగా ఉండేవి. స్పష్టత, సంక్షిప్తత ఆయన శైలి. 'తెలుగు పత్రిక పరిణామం - ప్రయోగాలు - ప్రయోజనం' అన్న వ్యాసంలో తెలుగు పత్రికా రంగంలో వాడే భాషా ప్రామాణీకరణ జరగలేదని విచారం వ్యక్తం చేశారు. విజయ వాడ, ఇతర ప్రాంతాల.లోనూ ఉపన్యాసకుడిగా ఆయనను ఆహ్వానించే వారు. ఆయన మాటల్లో అడుగడుగునా వ్యంగ్యం తొణికిస లాడేది. ఆయన గొప్పవాడిగా కనిపించే ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. మేధావిగా ఆయనకు ఎంత గుర్తింపు ఉన్నా ఎనిమిది పదుల వయసు నిండి నాకా, ఆయనతో మాట్లాడిన వారు ఎవరైనా ఆయన జ్ఞాన విస్తృతి చూసి ముచ్చట పడేవారు. నిబద్ధత కలిగి, విలువలకు జీవితాంతం కట్టుబడిన కమ్యూనిస్టుగా విజ్ఞానఖనిగా రాఘవాచారి పేరు గాంచారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమానికి ఆయన అందించిన సేవలు ఎనలేనివి. 30 ఏళ్ల పాటు విశాలాంధ్ర సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించిన రాఘవాచారి, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా, సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ సభ్యులుగా సేవలందించారు. 1972లో విశాలాంధ్ర ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవాచారి 2005 వరకు కొనసాగారు. రాఘవాచారి, హైదరాబాదులోని ఒక హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ 2019, అక్టోబరు 28వ తేది తెల్లవారు జామున మరణించారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన చేసిన సేవను తెలుగు ప్రజలు ఎప్పుడూ గుర్తించుకునే, ఉదాత్తమైన వ్యక్తిత్వం ఉన్న రాఘవాచారి నిస్సందేహంగా మేధావి.

# ప్రజా పాత్రికేయాన్ని కాపాడుకుందాం



పత్రికా స్వేచ్ఛ వదలరాని విలువైన ప్రత్యేక హక్కు అని గాంధీ అన్నారు. పత్రికా రంగం ప్రజాస్వామ్య నాల్గవ స్తంభం. మానవత్వ విలువల, సామాజిక బాధ్యతల, నైతిక పాత్రికేయత సమాజ నిర్మాణానికే మూలం. భారత జాతీయోద్యమంలో, స్వాతంత్ర్య సమరంలో, స్వేచ్ఛా సాధనలో, జాతీయ భావాల ప్రచారంలో, ఉద్యమాల నిర్మాణంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజా సమీకరణ, ఐక్యతలలో, బలమైన ప్రజాభిప్రాయ నిర్మాణంలో పత్రికా రంగం కీలకంగా కృషి చేసింది. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో, బ్రిటిష్ రాణి ప్రత్యక్ష ఏలుబడిలో బ్రిటిష్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛపై అనేక పరిమితులు విధించింది. లండన్ నుండి ప్రచురించే పత్రికలు భారత స్వాతంత్ర్య పోరాట ఘటనలను వక్రీకరించాయి. స్వాతంత్ర్యం తర్వాత భారత రాజ్యాంగ అధికరణ 19, దాని ఉపాధికరణలు వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛలను అందించాయి. జాతీయోద్యమంలో పాత్రికేయ కట్టడితో బాధలు పడిన భారత తొలి పాలకులు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించ లేదు.

ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పత్రికా స్వేచ్ఛను ప్రోత్సహించినట్లు, తనపై శంకర్స్ వీక్లీ విమర్శలను ఆహ్వానించినట్లు చరిత్ర చెపుతోంది. ప్రభుత్వ విధానాల విమర్శ వ్యక్తి విమర్శ కాదని, దిద్దుబాట్లకు అవకాశమిస్తుందని, దేశ నిర్మాణంలో అది అవసరమని నెహ్రూ ఉద్దేశం కావచ్చు. ఆర్ఎస్ఎస్ మతవాదయితే తానూ మతవాదినేనని వితండీకరించిన సోషలిస్టు జయప్రకాశ్ నారాయణ్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైన్యాన్ని, పోలీసులను, ప్రజలను ఒక బహిరంగ సభలో రెచ్చగొట్టారు. రాజ్యాంగ అధికరణ 352(2) ప్రకారం ఇందిర ఆత్యయిక స్థితిని రుద్దారు. 25 జూన్ 1975 నుండి 21 మార్చి 1977 వరకు 21 నెలల పాటు సాగిన అత్యవసర స్థితి కాలంలో పత్రికా స్వేచ్ఛ హరించబడింది. పాత్రికేయులను జైళ్ళలో పెట్టారు. కాని సమాజాన్ని మతపరంగా చీల్చలేదు. వైదికవాదులను ముస్లిం, క్రైస్తవులపై ఉసిగొల్పలేదు. ఆధిపత్య వర్ణాధికారంతో అల్పసంఖ్యాకులను పరాయీకరించలేదు. ప్రపంచీకరణలో ఉత్పత్తి రంగాలు, జాతి సంపదలతో పాటు సేవలనూ ప్రైవేటీకరించారు. ఈ నేపథ్యంలో పాత్రికేయ విధానంపై పరిమితులు ప్రారంభమయ్యాయి.

వార్తా ప్రసారం ప్రభుత్వాధికారంగా మారింది. వార్తా ప్రసార వ్యవస్థలు అందులో ప్రవేశించరాదన్న భావం నిర్మించబడింది. అయినా నాటి ప్రభుత్వాలు క్రమం తప్పకుండా పత్రికా సమావేశాలను నిర్వహించేవి. నేటి పాలకులు అధికరణ 19ని తుంగలో తొక్కారు. పత్రికా సమావేశాల ఊసే లేదు. సంఘీయులు పాత్రికేయులను విదేశాల్లో కూడా అవమానించారు, దాడులు చేశారు. నిజాలను బయటపెట్టి, నిర్మొహమాటంగా ప్రశ్నించిన, దేశభక్త, సత్యశోధక, ప్రజాపాత్రికేయులు, నిర్వాహకులను పాలకులు నేర పరిశోధన సంస్థల దాడులకు గురి చేస్తున్నారు. తమను సమర్థించని పాత్రికేయుల కంప్యూటర్లను విచ్ఛిన్నం చేశారు. వాటిలో తప్పుడు సమాచారాలను ఎక్కించారు. దొంగ సాకులతో ప్రాథమిక సమాచార నివేదిక, విచారణలు లేని, బెయిలు అవకాశం లేని చట్ట వ్యతిరేక కార్యక్రమాల నిరోధక చట్టం (ఉపా) కింద వారిని నిర్బంధిస్తున్నారు. జైళ్ళలో కుక్కుతున్నారు. టెలిగ్రాఫ్ ఆంగ్ల దినపత్రిక సంపాదకుడు ఆర్. రాజగోపాల్, అంతర్జాల పత్రికలు వైర్ సంపాదకులు సిద్ధార్థ వరదరాజన్, న్యూస్ క్లిక్ సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ, నిర్వాహకులు ముకేశ్ చక్రవర్తి మొదలగు వారు ఈ జాబితాలో ఉన్నారు.

అస్మత్ పాత్రికేయులకు అనుచిత ప్రయోజనాలు కల్పిస్తున్నారు. రిపబ్లికన్ టివి సంపాదకులు ఆర్ణబ్ రంజన్ గోస్వామి వీరిలో ప్రముఖులు. న్యాయస్థానాలు కూడా పాత్రికేయుల ప్రభుత్వ అనుబంధాన్ని బట్టి బెయిల్ నిర్ణయం తీసుకుంటున్నాయి. ఆర్ణబ్ గోస్వామి బెయిల్ కోసం ఒకేసారి కింది కోర్టు నుండి సుప్రీంకోర్టు దాకా అభ్యర్థనలు దాఖలు చేసినా న్యాయమూర్తులు అభ్యంతర పెట్టలేదు. పాత్రికేయులకు న్యాయం చేయడం న్యాయస్థానాల బాధ్యతన్నారు. బెయిల్ ఇచ్చి, ఆ తీర్పు ప్రతి అందినంత వరకు ఆగవద్దని, అంతర్జాల ప్రతి పైనే చర్య తీసుకొమ్మని ఆదేశించారు. ఉత్తరప్రదేశ్ హత్రాస్‌లో 19 ఏళ్ల దళిత బాలిక అగ్రవర్ణ సామూహిక అత్యాచార హత్యకు గురయ్యారు. ఆ సమాచార సేకరణకు వెళుతున్న కేరళ వాసి, ఢిల్లీ పాత్రికేయుడు సిద్దిక్ కప్పన్‌ను ఉపా చట్టం కింద అక్టోబర్, 2020 లో అరెస్టు చేసి మథుర జైళ్ళో పెట్టారు. జైల్లో ఆయనకు కోవిడ్ సోకినా బెయిల్ ఇవ్వలేదు. రెండేళ్ళ తర్వాత బెయిల్ ఇచ్చినా మరొక కేసులో జైల్లోనే ఉంచారు. 23 డిసెంబర్ 2022 న అలహాబాద్ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఇద్దరు స్థానికుల రూ. లక్ష హామీ షరతు విధించింది. కేరళీయ, ఢిల్లీ పాత్రికేయునికి స్థానిక నగదు పూచీకత్తు సాధ్యమా?

ఈ రోజు 72% పత్రికలు, టివిలు న్యూస్- 18 పేరుతో ముకేశ్ అంబానీ వే. పత్రికా రంగంలో సంచలన మార్పులు తెచ్చిన రామోజీ రావు దిన పత్రికలు, టివిలు (ఈనాడు తెలుగు దినపత్రిక, ఈటివి తెలుగు తప్ప) ముకేశ్ అంబానీ సొంతం. కోల్‌కత పాత్రికేయురాలు రాధిక రాయ్, ఆమె భర్త ఆర్థిక నిపుణులు ప్రణయ్ రాయ్ 1984లో 24 గంటల ప్రసార స్వతంత్ర్య న్యూ ఢిల్లీ టివి (ఎన్‌డిటివి) ని స్థాపించారు. వార్తా ప్రసారాలపై ప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని తెంచారు. నిష్పక్షపాత వార్తలను అందించారు. ప్రధాని మోడీ ఎన్‌డిటివికి ప్రకటనలు ఆపు చేయించారు. వ్యాజ్య వ్యూహం పన్నారు. వారి పత్రికా స్వేచ్ఛపై దాడి చేశారు. 2022 ఆగస్టులో బహుళ జాతి సంస్థ యజమాని మోడీ మిత్రుడు గౌతం అదానీ ఎన్‌డిటివిలో 29.18 % వాటాను కబ్జాచేశారు. నవంబర్‌లో మరో 8% వాటాను కొన్నారు. డిసెంబర్ లో రాయ్ దంపతుల నుండి 27.53% వాటాను మాయాజాలంతో సంపాదించారు. దీంతో ఎన్‌డిటివిలో అదానీ వాటా 64.71కి ఎదిగింది. మోడీ అనానుకూల, ప్రజానుకూల పాత్రికేయత మూతపడింది. పత్రికల సంపాదక ప్రమాణాల పెంపుకు, పత్రికా స్వేచ్ఛ రక్షణకు స్థాపించబడ్డ స్వతంత్ర సంస్థ భారత ఎడిటర్స్ గిల్డ్ కు మౌనమే మిగిలింది.

దేశంలో ప్రతి రాజకీయ పార్టీకి దినపత్రికలు, టివి ఛానళు ౣన్నాయి. 2021 ఫిబ్రవరికి 900 అనుమతించిన ప్రైవేట్ ఉపగ్రహ ఛానళ్ళున్నాయి. ఇవి తమ యాజమాన్య కార్పొరేట్ సంస్థలకు, తమకు వాణిజ్య ప్రకటనలిచ్చిన సంస్థలకు, కార్పొరేట్ అనుబంధ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తాయి. ప్రజాస్వామ్యానికి, సమాజానికి ప్రజలు ఐదవ స్తంభం. ఈ రోజు ప్రజలు మతాధారంగా చీల్చబడ్డారు. పాలకులు మెజారిటి మతస్థులకు మతోన్మాదాన్ని ఎక్కించారు. వారి మెదళ్ళను అబద్ధాలతో, చారిత్రక వక్రీకరణలతో నింపారు. ఈ పనిలో పాలకవర్గ దళారీ సంస్థల ధృతరాష్ట్ర విశ్వవిద్యాలయం (వాట్స్యాప్‌లు) ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు పురుషుల క్రికెట్, నేరాలు, చలనచిత్ర ప్రముఖులు, రాజకీయులు పత్రికారంగ ప్రధాన అంశాలు. సామాన్యులకు, స్త్రీలకు, సామాజికంగా వెనక్కునెట్టబడ్డ వారికి స్థానం లేదు. నేటి పాలకులు రాబోయే ఎన్నికల్లో కూడా నెగ్గితే ప్రజాపాత్రికేయతకే కాదు, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, పేద ప్రజా బాహుళ్యానికి ముప్పు. సమాజ మార్పుకు పత్రికా రంగం తక్షణ స్వల్పకాలిక ఆయుధం. సత్యసేకరణ, వాస్తవ నివేదిక పాత్రికేయతకు ప్రధానం. పాత్రికేయతనూ, పాత్రికేయులనూ నేటి పాలకులు చీల్చారు. ప్రభుపక్ష పాత్రికేయులను ప్రయోజనాలతో ప్రోత్సహిస్తున్నారు. ప్రజాపాత్రికేయుల మీద ఊహించని రీతుల్లో విపరీతమైన వత్తిడి పెంచారు. స్వేచ్ఛగా నిజాలు రాయడానికి, పాలకపక్ష ప్రజాస్వామ్య, రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను, భావజాల, సాంస్కృతిక దుర్మార్గాలను ప్రస్తావించడానికి అనేకులు జంకుతున్నారు. జనసామాన్యానికి అవసరమైన ప్రజా పాత్రికేయులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులందరిదీ. రాజ్యాంగమిచ్చిన పాత్రికేయ రక్షణకు ప్రజా సంఘాలు, పౌర హక్కుల వేదికలు, ప్రత్యామ్నాయ పార్టీలు కూడా పోరాడాలి.

చారిత్రక వక్రీకరణలతో నింపారు. ఈ పనిలో పాలకవర్గ దళారీ సంస్థల ధృతరాష్ట్ర విశ్వవిద్యాలయం (వాట్స్యాప్‌లు) ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు పురుషుల క్రికెట్, నేరాలు, చలనచిత్ర ప్రముఖులు, రాజకీయులు పత్రికారంగ ప్రధాన అంశాలు. సామాన్యులకు, స్త్రీలకు, సామాజికంగా వెనక్కునెట్టబడ్డ వారికి స్థానం లేదు. నేటి పాలకులు రాబోయే ఎన్నికల్లో కూడా నెగ్గితే ప్రజాపాత్రికేయతకే కాదు, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, పేద ప్రజా బాహుళ్యానికి ముప్పు. సమాజ మార్పుకు పత్రికా రంగం తక్షణ స్వల్పకాలిక ఆయుధం. సత్యసేకరణ, వాస్తవ నివేదిక పాత్రికేయతకు ప్రధానం. పాత్రికేయతనూ, పాత్రికేయులనూ నేటి పాలకులు చీల్చారు. ప్రభుపక్ష పాత్రికేయులను ప్రయోజనాలతో ప్రోత్సహిస్తున్నారు. ప్రజాపాత్రికేయుల మీద ఊహించనిరీతుల్లో విపరీతమైన వత్తిడి పెంచారు. స్వేచ్ఛగా నిజాలు రాయడానికి, పాలకపక్ష ప్రజాస్వామ్య, రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను, భావజాల, సాంస్కృతిక దుర్మార్గాలను ప్రస్తావించడానికి అనేకులు జంకుతున్నారు. జనసామాన్యానికి అవసరమైన ప్రజా పాత్రికేయులను






# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంచు విష్ణు

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు విష్ణు 12 జ్యోతిర్లింగాల దర్శన యాత్రను పూర్తి చేశారు. ఈ యాత్రలో భాగంగా 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నటుడు మంచు విష్ణు. భక్తిరస చిత్రంగా రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు గత కొంతకాలంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న జ్యోతిర్లింగాలను సందర్శిస్తూ వస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా ఆయన కేదార్‌నాథ్, రామేశ్వరం, సోమనాథ్ వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఇక 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతో ఆయన 12 జ్యోతిర్లింగాల యాత్ర పూర్తయింది. తాజాగా ఈ విషయాన్ని మంచు విష్ణు వెల్లడించారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో దర్శనం పూర్తవడంతో, పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలన్న తన కోరిక నెరవేరిందని విష్ణు ఆనందం వ్యక్తం చేశారు. "నా మనసు నిండిపోయింది. నా ఆత్మ ఆశీర్వదించబడినట్లు అనిపిస్తుంది. జీవితం ప్రస్తుతం సానుకూలత, కృతజ్ఞత మరియు శాంతితో నిండి ఉంది" అని ఆయన ట్వీట్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం తన హృదయానికి చాలా దగ్గరైనదని, ఈ సినిమా కథ తాను ప్రస్తుతం అనుభవిస్తున్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. హర్ హర్ మహాదేవ్! అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో రాసుకోచ్చారు.



# టాలీవుడ్‌లో కనిపించని బేబమ్మ

ఉప్పెన సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. బ్యాక్ టూ బ్యాక్ హిట్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ఖాతాలో వేసుకుంది ఈ వయ్యారి. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. వరుసగా హ్యాట్రిక్స్ హిట్స్ అందుకున్న మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, మనమే వంటి సినిమాలు వరుస ఫ్లాపులు పడ్డాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం జస్ట్ ఫర్ ఛేంజ్ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాతో అక్కడ బేబమ్మకు మంచి క్రేజ్ వచ్చేసింది. ఇక ఇప్పుడు తమిళంలోనూ అవకాశాలు అందుకుంటుంది. కార్తీ సరసన వా వాతియార్ సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ విడుదల కావాల్సి ఉండగా అనుహ్యంగా వాయిదా పడింది. అలాగే తమిళంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న అడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే తమిళంలో చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతోపాటు మలయాళంలోనూ మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా మరో క్రేజ్ ఛాన్స్ కొట్టేసింది. పృథ్వీరాజ్ సుకుమార్ రూపొందిస్తున్న ఖలీఫా చిత్రంలో ఈ అమ్మడు కనిపించే ఛాన్స్ ఉన్నట్లు టాక్. 2022లోనే ఈ మూవీ ప్రకటన వచ్చినప్పటికీ ..
పృథ్వీరాజ్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో సినిమా ఆలస్యమయ్యింది. ఇక ఇప్పుడు జూలై నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది.

# ఆ స్టార్ హీరోయిన్ బాత్రూమ్‌లో నా ఫొటో ఉండేది : సల్మాన్‌ఖాన్



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు వందకోట్ల మార్క్ ను దాటేశాయి. కాగా హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. ఇటీవలే మురగదాస్ తో కలిసి సికిందర్ అనే సినిమా చేశాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఊహించని విధంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. అలాగే కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు సల్మాన్ తన సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. 50 వయసు దాటినా కూడా సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్ గా ఉన్నాడు. అంతే కాదు ఈమధ్య సల్మాన్ ఖాన్ ను చంపేస్తామని ఓ గ్యాంగ్ బెదిరిస్తున్న విషయం తెలిసిందే.. ఇదిలా ఉంటే తాజాగా సల్మాన్ ఖాన్ కపిల్ శర్మ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశాడు. ఈ షోలో సల్మాన్ ఖాన్ ఫోటోలను ఫ్లక్సీల్లో, రోడ్డుపక్కన, సెలూన్ షాప్స్ లో ఎలా వాడుకుంటారో ఫోటోలు వేసి చూపించారు. ఈ ఫోటోలకు స్లామం పడిపడి నవ్వుకున్నాడు. అలాగే ఆయన మాట్లాడుతూ హీరోయిన్ కరీనా కపూర్ బాత్రూమ్‌లో కూడా నా పోస్టర్ ఉందని విన్నాను. నేను ఒకసారి వల్ల ఇంటికి కూడా వెళ్లి చూశా.. అప్పుడు ఆమె వయసు 8 ఏళ్ళు ఉంటాయి. ఆతర్వాత ఆమెకు 15 ఏళ్ళు వచ్చాకా నా పోస్టర్ తీసేసి రాహుల్ రాయ్ పోస్టర్ పెట్టుకుంది అని చెప్పుకొచ్చాడు.

# సుమంత్ సినిమాను మెచ్చుకున్న మహేశ్



మహేష్ బాబు ఎంత పెద్ద స్టార్ హీరోనో అంతే మంచి మనిషి.. సాయంలోనే కాదు తన సినిమాలతో పాటు పక్కవారి సినిమాలను కూడా ఎంతో సపోర్ట్ చేస్తూ ఉంటారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా తన సపోర్ట్ అందిస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబు ఎన్నో సినిమాల టైటిల్స్, టీజర్లు, సాంగ్స్ ను రిలీజ్ చేశారు. అలాగే తాను చూసిన సినిమా ఏదైనా మంచిగా అనిపిస్తే వెంటనే సోషల్ మీడియా వేదికగా ఆ సినిమా టీమ్ కు అభినందనలు తెలుపుతారు మహేష్. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆయన ఓ ఎమోషనల్ డ్రామా పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే కుబేర సినిమా పై ప్రశంసలు కురిపించిన మహేష్ తాజాగా మరో సినిమాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సినిమా ఏ దంటే.. ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న సినిమాల్లో అనగనగ సినిమా ఒకటి. సుమంత్, కాజల్ చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో సుమంత్ తన నటనతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. తండ్రి కొడుకు మధ్య ఉండే ఎమోషనల్ బాండ్ ను చక్కగా చూపించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. తాజాగా మహేష్ బాబు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించాడు.





# పాండ్యతో డేటింగ్‌పై స్పందించిన నటి ఇషా

టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యతో బాలీవుడ్ నటి ఇషా గుప్తా డేటింగ్‌లో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై ఎట్టకేలకు స్పందించింది నటి ఇషా గుప్తా. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇషా గుప్తా మాట్లాడుతూ.. అవును, మేమిద్దరం కొంతకాలం మాట్లాడుకున్నాం. కానీ మేము డేటింగ్ చేశామని నేను అనుకోవడం లేదు. కొన్ని నెలల పాటు మా మధ్య సంభాషణలు జరిగాయి. బహుశా ఇది జరగవచ్చేమో, లేదా జరగకపోవచ్చేమో అన్న దశలో ఉండేవాళ్లం. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయింది. కాబట్టి దాన్ని డేటింగ్ అని చెప్పలేం అని వివరించారు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, మనస్పర్థలు కూడా రాలేదని.. అయితే మేము కలవడం అనేది రాసిపెట్టిలేదని తెలిపారు. మేమిద్దరూ చాలా భిన్నమైన వ్యక్తులమని, అందుకే విషయాలు ముందుకు సాగలేదని ఇషా చెప్పుకోచ్చారు.

# భారీ సినిమా నుంచి శ్రీలీల అవుట్



ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా దూసుకుపోతుంది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పిస్తుంది. పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయమైంది శ్రీలీల. తొలి సినిమానే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో చేసింది ఈ చిన్నది. ఆతర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కానీ ఆ తర్వాత శ్రీలీల చేసిన సినిమాలేవీ బాక్సాఫిస్ దగ్గర విజయాన్ని సాధించలేకపోయాయి. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నప్పటికీ ఈ అమ్మడి అనుకున్నంత సక్సెస్ మాత్రం రాలేదు. భగవంత్ కేసరి సినిమా హిట్ అయినప్పటికీ ఆ హిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించినా కూడా ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా నితిన్ తో రాబిన్ హుడ్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,